జూలై - 2017

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక

ప్రధాన సంపాదకులు :

**రెవ.డా॥ కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

**సామ్రాట్ కొడవటికంటి**

**చందా వివరాలు :**

సంవత్సర చందా రూ. 200/-

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-

**చిరునామా :**

ఎడిటర్, పరిశుద్ధత

పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లౌపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

ఫోన్: 08592-231281

సెల్ : 9704255416

**బ్యాంక్ అకౌంట్ వివరాలు :**

A/c Name: **K. Joseph**

A/c No.: **10957380353**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890

## విషయసూచిక

| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| బర్నబా | కొడవటికంటి | 03 |
| నిన్నటి దినము | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 05 |
| ఆంధ్రక్రైస్తవ కీర్తనల చరిత్ర | | 07 |
| | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | |
| హవ్వ | | 09 |
| | శ్రీమతి రేచల్ జోసఫ్ | |
| ఏడు సంఘాలు | | 11 |
| | బ్రదర్ కె. సామ్రాట్ | |
| దేవుడు - సిరి | | 13 |
| | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | |
| యోసేపు | మామయ్య కథలు | 14 |
| | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | |
| క్రీస్తుదాసు | సాక్ష్యము | 16 |
| లోకంతీరు | ఇమ్మానియేలు రాజేంద్ర | 20 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | | 23 |
| | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | |

**INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP**

**EVANGELISM**
- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

**RELIEF**
- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు ప్రభువు నామమున శుభాభివందనములు.

'పరిశుద్ధత' మాస పత్రికను ఆదరిస్తున్న మీ అందరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. అనేకమంది చందా కట్టటం లేదు. మేము పత్రిక పంపిచే వారిలో నూటికి నలుగురు మాత్రమే చందా కట్టిన వాళ్ళు. కొన్ని వందల మంది పత్రికను ఉచితంగానే పొందుతున్నారు. దేవున్ని అభిమానించే వారు బొత్తిగా కరువైపోతున్నారు. నేను ఈ మధ్య గమనించింది ఏంటంటే, మనుష్యులను అభిమానించి వారి కోసం డబ్బు ధారాళంగా ఖర్చు పెట్టే వాళ్లు కోకొల్లలుగా ఉన్నారు. సినిమా యాక్టర్స్, రాజకీయ నాయకుల కోసం తమ కష్టార్జితాన్ని ఎంతో ఉత్సాహంగా ఖర్చు చేసి తమ అభిమానాన్ని చాటుకునే వాళ్ళు మన చుట్టుప్రక్కల చాలామంది ఉన్నారు.  వాళ్ళ సొమ్మంతా బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. ఎందుకంటే, వీళ్ళు ఎవరో తెలియని వారికోసం, వారి వల్ల వీరికి ఎలాంటి ప్రతిఫలం రాదని తెలిసినా కూడా వందల రూపాయలు ఖర్చు చేసి ఫ్లెక్సీలనీ, కరపత్రాలనీ, ఇంకా ఇతరత్రా అవసరాలకి తమ కష్టార్జితాన్ని ఇవ్వడం అవివేకమే. దేవుడు ఆరోగ్యమిస్తేనే కష్టపడి పనిచేసి డబ్బు సంపాదించ గలుగుతున్నారు. అలాంటిది, దేవుని కార్యాలకు కాకుండా ఈ లోకానుసారమైన కార్యక్రమాలకు ఖర్చు చేస్తూ దేవుడు తమకు ఇచ్చిన ఆరోగ్యాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. అయినప్పటికీ కృప గలిగిన దేవుడు అలాంటి వారికి ఇంకా సమయమిస్తున్నాడు వాళ్ళు దేవున్ని గుర్తించాలని.

పత్రిక చందా విషయం మేము ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎవరికీ చీమకుట్టినట్లయినా లేదంటే, దేవుని కార్యాలకు వాళ్ళు ఎంత విలువ ఇస్తున్నారో అర్ధమవుతుంది. ఒక సంవత్సర మొత్తంలో కేవలం 200 రూపాయలు కట్టలేని దయనీయ స్థితిలో ఎవరూ లేరు కాని, దేవుని కార్యాలకి విలువ ఇవ్వకపోవడమే చందా కట్టలేకపోవడానికి కారణంగా భావించాల్సి వస్తుంది. దయచేసి చందా కట్టని వాళ్ళు, మీ సంవత్సర చందా కట్టి పత్రిక అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాను. మీరు నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచి నట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. K. Joseph, A/c No. 10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890. మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు 9440217726 నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్!

–ఎడిటర్

**K. Joseph, SBI Main Branch, Ongole**
**A/c No. 10957380353**

| సీరియల్ నంబరు | |
|---|---|

సీరియల్

# బర్నబా

**14**

## (అపొస్తలుడు రెండవభాగం)

**– కొడవటికంటి**

“రాత్రి నేను ఆలోచిస్తుంటే ఇక్కడ వున్న అన్యజనుల నుండి వచ్చిన విశ్వాసుల హృదయాలు గలిబిలిగా మార్చబడినవి. అంతేకాక యెరూషలేము నుండి వచ్చిన వారు యెరూషలేము సంఘంలోని వారందరు సున్నతి చేయబడిన వారని చెప్పుచున్నందున ఈ సంఘ పెద్దలలో కొందరిని యెరూషలేము తీసికొని వెళ్ళి శిష్యుల ద్వారానే యదార్ధత బయలు పరచబడవలెను”అన్నాడు పౌలు.

ఉదయాన సమావేశం ప్రారంభం కాగానే లూకియ లేచి “యెరూషలేము సంఘము నుండి వచ్చిన బోధకుల వలన తలెత్తిన ఈ వివాదం యెరూషలేము సంఘంలోనే చర్చించటం మంచిదని నా భావన” అని అన్నాడు.

బర్నబా లేచి “ ఈ ఆచార వ్యవహారాలలో కాని, సున్నతి విషయంలో కాని మాకు పొరపాటు భావాలు ఉన్నవని కాని, మేము సువార్తను తప్పుగా బోధిస్తున్నామని కాని అనుకోవడం లేదు. పరిశుద్ధాత్మ దేవుని నడిపింపు లేక మేము ఇంతవరకు ఒక్క అడుగైనా వెయ్యలేదు,ఒక మాటైనా పలుకలేదు. అయినప్పటికి యెరూషలేము సంఘము నొద్దకు వెళ్ళుటకు మాకిష్టమే.ఈ సంఘంలో నుండి కొందరు సహోదరులను కూడా తీసుకొని వెళ్ళటం మంచిది” అని సభ ముగించాడు.

మరునాడు యెరూషలేము సంఘము నుండి వచ్చిన వారు సెలూకయ ఓడరేవునకు వచ్చి, సముద్రమార్గమున సిసారియ పట్టణమునకు వచ్చి అక్కడ నుండి యెరూషలేము చేరారు. యెరూషలేము సంఘంలో పరిసయ్యుల తెగకు చెందిన విశ్వాసులకు నాయకునిగా వ్యవహరిస్తున్న సింతస్‌కి జరిగిన సంగతులు వివరించారు. పౌలు, బర్నబా, తీతు మరికొందరు అంతియొకయ విశ్వాసులు వెదక వస్తున్నారని చెప్పారు.

అంతియొకలో ఉదయాన్నే గుర్రపుబగ్గీలో బయలుదేరి అక్కడకు చేరి మరునాటి సాయంకాలానికి బెబ్లోను చేరారు. అక్కడ ఒకరోజు విశ్రాంతి తీసికొని మరునాటి సాయంకాలం సీదోను పట్టణం చేరి అక్కడున్న విశ్వాసుల యొద్దకు వెళ్ళారు. బర్నబాకి ఇవన్ని క్రొత్త ప్రదేశాలే తీతుకు పౌలుకు ఇవి సుపరిచితం. ఈ ప్రాంతంలో విస్తారంగా సేవ చేసియున్నారు.

సీదోనులో ఆ రాత్రి ప్రార్ధన కూటములో పౌలు తమ మొదటి సువార్త దండయాత్రలో ప్రభువు వైపునకు తిరిగిన సంగతిని వివరించినప్పుడు వారందరికీ అమితమైన ఆనందం కలిగినది.

తర్వాత తూరు పట్టణంలోని విశ్వాసులతో ఒకరోజు గడిపి అక్కడి విశ్వాసులను బలపరచి నలుబది మైళ్ళు గుర్రపు బగ్గీలో ప్రయాణం చేసి ‘సిప్పోరిస్’ పట్టణంలో ప్రవేశించి అక్కడ సువార్త ప్రకటించారు. ఆ పట్టణంలో కూడా సగం జనాభా ఫినికే భాష మాట్లాడుతున్నారు. అయినను గ్రీకు భాషను ధారాళంగా అర్ధం చేసుకొనేవారు. బర్నబా, పౌలు, తీతు ముగ్గురూ గ్రీకు భాషను అనర్గళంగా మాట్లాడగలరు.ఆ మరునాడెల్లా నలభైమైళ్ళు ప్రయాణం చేసి సమరయ చేరుకున్నారు.

ఇప్పటికి పది సంవత్సరముల క్రితమే యోహాను పేతురు ద్వారా సమరయలో గొప్ప సంఘం ఏర్పరచబడి యున్నది. ఫిలిప్పు కూడా గొప్ప సేవ చేయుచున్నాడు. సమరయలో షెకెములో రెండు దినములు సేవ చేసి బేతేలు మీదుగా యెరూషలేములో ప్రవేశించారు.

వారు యెరూషలేములో ప్రవేశించునప్పటికి పగలు మూడవ జాము ముగిసింది. నేరుగా పేతురుగారింటికి వెళ్ళారు. పౌలు, బర్నబాలు అక్కడికి వచ్చిన సంగతి శిష్యులందరికి వెంటనే తెలిసిపోయింది. సాయంకాలమయ్యేటప్పటికి సంఘపు వారు అపొస్తలులు, సంఘపెద్దలు అందరు వారిని పరామర్శింప వచ్చారు.అందరి ముఖాలు కళకళలాడుతున్నాయి. అందరు ఆశీనులైన తర్వాత బర్నబా కొన్ని సంవత్సరాల క్రితం పౌలుతో కలిసి చందా తీసికొని

యెరూషలేములోని శిష్యులకిచ్చిన తర్వాత కుప్ర, పంఫూలియ, పిసిదినియ, ఈకొనియ, అత్తాలియ, గలతీ దేశములలో ప్రభువు తమకు తోడైయుండి చేసినవన్నీ వివరించినప్పుడు సంఘమంతా ఏకకంఠంతో ప్రభువును స్తుతించారు.

పరిసయ్యుల తెగలో ముఖ్యుడైన సిరింధియ లేచి "ప్రభువును అంగీకరించిన అన్యజనులకు మీరు సున్నతి చేయించారా?" అని మరలా సభికులనందరిని పరశీలనగా చూస్తూ "మోషే ధర్మశాస్త్రము గైకొనుడని వారికి ఆజ్ఞాపించారా?" అన్నాడు.

" ఆ విషయం చర్చించటానికే మేము ఇక్కడికి వచ్చాము" అన్నాడు. బర్నబా పౌలును,తీతును వారికి చూపిస్తూ.

పేతురు లేచి అందరిని నిశ్శబ్ధంగా వుండవలెనని చేత్తో సైగ చేసి "సహోదరులు

అనేక దినములు సేవ చేస్తూ బహుదూరము నుండి ప్రయాణం చేసివచ్చారు.వారికి విశ్రాంతి అవసరము రేపు ఉదయమున మనమందరము ఇక్కడే కలుసుకొని ప్రభువు సన్నిధిలో ఈ సమస్యను పరిష్కరించుకొనగలం" అని సభను ముగించారు.

మరునాడు అపొస్తలులు,పెద్దలు మాత్రం సమావేశమయ్యారు. సిరింధియ అన్యజనులైన విశ్వాసులు సున్నతి పొంది రక్షణలోనికి రావాలని గట్టిగా చెప్పాడు.

"అనగా ముందు యూద మతములో ప్రవేశిస్తేనే గాని రక్షణ కలుగదా?" అని బర్నబా అడిగాడు.

ఈ విధంగా రెండుగంటలకు పైగా వాద ప్రతివాదనలు జరిగినవి. అయితే ఏ విషయము ఒక కొలిక్కిరాలేదు. పేతురుగారు లేచి నిలబడి.....

"సహోదరులారా, ఆరంభమందు అన్యజనులు నా నోట సువార్త వాక్యము విని, విశ్వసించులాగున నన్ను దేవుడు ఏర్పరచుకొనెనని మీకు తెలియును మరియు హృదయములను ఎరిగిన దేవుడు మనకు అనుగ్రహించినట్లుగానే వారికిని పరిశుద్ధాత్మను అనుగ్రహించి వారిని గూర్చి సాక్ష్యమిచ్చెను వారి హృదయములను

విశ్వాసము వలన పవిత్రపరచి మనకును వారికిని ఏ బేధమైనను కనుపరచలేదు. కనుక మనమైనను మన పితరులైనను మోయలేని కాడిని శిష్యుల మెడమీద పెట్టి మీరెందుకు దేవుని శోధించుచున్నారు? ప్రభువైన యేసు కృప చేత మనము పొందుదుమని నమ్ముచున్నాము కదా! అలాగే వారును రక్షణ పొందుదురు'' అని అన్నప్పుడు ఆ సమూహమంతయు ఈ సమస్య పరిష్కారమైనదని గ్రహించారు.

యేసుప్రభువు తమ్ముడైన యాకోబు ఆ సంఘమంతటికిని అధ్యక్షుడుగా ఉన్నందున ఆయన లేచి "సహోదరులారా ఆలకించుడి" అన్నాడు.

పౌలు మౌనంగా ఉన్నాడు.దేవుని క్రియలను,ఆయన కార్యములను మనము మౌనముగా ఉన్నప్పుడే గ్రహించగలమని పౌలు బర్నబాతో చాలాసార్లు అన్నాడు.ఆ విషయం ఇప్పుడు బర్నబా గ్రహించాడు.నిన్నటి వరకు అసహనముగా వున్న పౌలు ముఖం ఇప్పుడు ప్రశాంతముగా మారటం బర్నబా గమనించాడు.తను కూర్చున్న చోటనుండి లేచి పౌలు గారి వద్ద కూర్చున్నాడు.పౌలు సంతోషంగా బర్నబావైపు చూచాడు.

"అన్యజనులలో నుండి దేవుడు తన నామము కొరకు ఒక జనమును ఏర్పరచుకొనుటకు వారిని ఏలాగు మొదట కటాక్షించాడో సుమెయోను వివరించియున్నాడు" అనినప్పుడు పౌలు ఆశ్చర్యపోయాడు. యాకోబు ఎందుకు సుమెయోను అన్నాడు. పేతురనికాని, కేఫా అని కాని ఎందుకు అనలేదు? అనుకొన్నాడు **(సశేషం)**

**మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు**

| | |
|---|---|
| **Name** | **: K. Joseph** |
| **A/c Number** | **: 10957380353** |
| **Bank** | **: State Bank of India** |
| | **Main Branch, Ongole** |
| **IFSC Code** | **: SBIN0000890** |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్‌సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.

# నిన్నటి దినము

స్యూరుడు అస్తమిస్తే క్రొత్త రోజు మొదలవుతుంది. అది బైబిలు లెక్క అస్తమయము కలుగగా ఒక దినమాయెను. అస్తమయము ఈ రోజును నిన్నటి దినముగా మారుస్తుంది. మనము నిన్నటి వారమే. ఈ రోజు బ్రతికి ఉన్నాము. అంటే నిన్నటి దిన జ్ఞాపకాలతో జీవిస్తాము. నిన్నటి దిన జ్ఞాపకాలు మనల్ని వెంటాడుతూ ఉంటాయి. అవి మన రేపును కూడా వెంబడిస్తాయి. చేదు అయనా తీపి అయినా మంచి అయినా చెడు అయినా మన ఈ దినములో పని చేస్తుంటాయి. మనం వాటిని తప్పించుకోలేము. ఒకేవేళ నిన్నటి దినము మన జ్ఞాపకములు లేకుండే స్థితికి మనం వస్తే మనల్ని పిచ్చివాళ్ళు అంటారు. కాలం గడిచే కొలది నిన్నటి దినాన్ని కొంత మాత్రమే మనం మరచిపోతాము.

యేసుప్రభువు తన ప్రసంగాలలో రేపటిని గూర్చి చింతించవద్దు అన్నాడు. ఆలోచింపవద్దు అనలేదు. ప్లాను చేయవద్దు అనలేదు. ఆయన ప్రసంగాలలో పాత నిబంధన లోని ఎన్నో దినాలను గురించి జ్ఞాపకము ఉంచుకున్నాడు. నిన్నటి దినాలు అవి మనకిచ్చిన పాఠాలు చాలావరకు మన జీవితాల్ని నడిపిస్తాయి. దేవునికి వేయి సంవత్సరాలు నిన్నటి దినమువలె ఉన్నవి. అంటే ఆదాము ఆరు రోజుల క్రితము వాడు. అబ్రాహాము నాలుగు రోజుల క్రిందటి వాడు. దావీదు మూడు రోజుల క్రిందటివాడు. పౌలు, పేతురు, యోహాను రెండు రోజుల క్రిందటి వారు. ఆది క్రైస్తవులు అందరూ ఒకరోజు క్రిందటివారు. అవి మనము భావిస్తే మనము వారికంటే దగ్గరలో ఉన్నామా అనిపిస్తుంది. అనిపించటం కాదు అది నిజము కూడా. ఆదాము నుండి హతసాక్షి ఐన్‌స్టైన్ వరకు ఒక కాల కొలతబద్ద పెట్టి పైవిధముగా విభాగిస్తే వారందరూ మనతోటి వారు మన తరం వారు అని, వారి జీవితాలకి హృదయాలకి దేవునితో వారి సంబంధాలు ఎడబాటు అయిన దినములు మనకు ఎంతో కనువిప్పు కలిగించి నేటి దినమున మన జీవితాలు దేవునితో ఎట్టి సంబంధము కలిగిఉన్నాయో మనకు అర్థం అవుతుంది. ఎంతో సంతోషం కలుగుతుంది. అబ్రాహాము లోతు కొరకు గోజాడిన సంగతి, మోషే తనను కనాను దేశములోనికి రానిమ్మని బ్రతిమాలు తుంటే యెహోవా దేవుడు 'చాలును ఇక ఈ సంగతిని గూర్చి నాతో మాట్లాడవద్దని' ఒక మనిషి ఇంకొక మనిషితో మాట్లాడినట్లు మాట్లాడడం ఇవన్నీ నిన్నటి దిన విశేషాలే. మనము నిన్నటి వారమే. మనకు ఏమి తెలియదు అంటే పూర్వము జరిగిన విషయాలు తెలియవు.

భూమి మీద మన దినములు నీడవలె ఉన్నవి. ఎంత వేగంగా పెరిగామో అంత వేగంగా తరిగిపోతున్నాము. అందుకే "మునుపటి తరమువారి సంగతులు విచారించుము, వారి పితరులు పరిశీలించిన దానిని బాగుగా తెలుసు కొనుము". వారు పరిశీలించారు. శ్రమించిన దానిని క్షుణ్ణంగా తెలిసికున్నారు. వారు నీకు బోధించుదురు గదా. "దివారాత్రము దానిని (బైబిలు) ధ్యానించువాడు ఆకువాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలెనే ఉండును". యేసు ఫలములు వెదక వచ్చినపుడు ఫలములు ఉంటాయి.

తరము వెంబడి తరము గతించిపోవును. ఎల్లప్పుడు భూమి మీద ఒక తరము ఉంటుంది. కాని అందు జీవించిన వారందరు మిగిలిన జీవరాశులవలెనే మరువ బడతారు. పితరులకు ప్రతిగా నీ కుమారులుందురు" భూమియందంతట నీవు వారిని అధికారులుగా నియమించెదవు. తరములన్నిటను నీ నామమును జ్ఞాపకముండునట్లు నేను చేయుదును" అని ప్రభువు వాగ్ధానమిచ్చియున్నాడు.

మనుష్యులు తరువాత తరమువారి వలన మరువబడ కూడదని ఎన్నో ఎన్నో కట్టడాలు కట్టించారు. శిలలు చెక్కించారు. కాని వారితో వారి క్రియలు కూడా నిన్నటి దినముననే మరువబడ్డాయి. మొదట మానవుడైన ఆదాము నుండి నేటి స్టెయిన్స్ వరకు మధ్యకాలములో దేవునితో ప్రతిదినము నడచిన వారిని నిన్నటి దినము అన్ని దినములలో మానవులు జ్ఞాపకం ఉంచుకునేలా దేవుడు దీవిస్తాడు. 'అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని. ఆ పట్టణములో ప్రకాశించుటకై సూర్యుడైనను చంద్రుడైనను దానికక్కరలేదు. అక్కడ రాత్రి లేనందున అస్తమయమును ఉదయమును ఉండవు. నిన్నటి దినమనునది ఉండదు". **ఆమేన్.....!**

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

విద్యను అమ్ముతున్న ఈ కాలంలో విద్యాదానం చేస్తున్న

# I.E.R.F. మిషన్ విద్యా సంస్థలు

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడిన సంస్థ)

కృపాదానంగారి వీధి, క్లౌపేట, 6వ లైను, ఒంగోలు

బీద బడుగు వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు గొప్ప సదవకాశం. త్వరపడండి I.E.R.F. సంస్థ గత 40 సంవత్సరాలుగా పేద బడుగువర్గాల అభ్యున్నతి కొరకు విద్యారంగంలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపట్టి రెసిడెన్షియల్ స్కూల్‌తో సమానంగా విద్యను అందిస్తుంది. గత ఏడాది మా U.C.L.I. స్కూల్‌నందు 10వ తరగతిలో 95% ఉత్తీర్ణత. అంతమాత్రమే కాక ఈ సంస్థలో చదివిన వారికి దైవానుగ్రహం కూడా మెండుగా లభిస్తుందని చెప్పటానికి ఋజువు ఈ సంస్థలో చదివిన వారు అనేకులు విదేశాలలో (అమెరికాలో) ఉద్యోగం చేస్తూ ఉండటం గమనార్హం. ఈ విధంగా పేద బడుగు వర్గాల అభ్యున్నతిని సాధిస్తున్న I.E.R.F. సంస్థ గత 4 సంవత్సరాలుగా 1,2,3 తరగతులకు ఉచితముగా కాన్వెంట్ స్థాయిలో ఇంగ్లీషు బోధన మొదలుపెట్టింది. పై క్లాసుల వారికి కూడా అతి తక్కువ ఫీజుతో ఇంగ్లీషు బోధన కలదు. టీచర్స్ ఇంగ్లీషు మాతృభాష అయిన ఇంగ్లండు దేశపు వారు కావటం ఇంకొక ప్రత్యేకత. మా స్కూలునందు ఎలిమెంటరీ పిల్లలు సైతం ఇంగ్లీషు మాట్లాడము గమనార్హం.

## మా స్కూలు ప్రత్యేకతలు

★ అన్ని తరగతుల విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కలదు.
★ 1,2,3 తరగతులకు ఇంగ్లండ్ దేశపు యువతులచే ఉచిత ఇంగ్లీషు బోధన.
★ విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం మరియు ఒక జత యూనిఫాం ఉచితంగా ఇవ్వబడును.
★ విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా ఉచిత హాస్టల్ సౌకర్యం కలదు.
★ కులమత సంబంధం లేదు ఎవరైనా బీదవారుగా ఉన్నవారు మా హాస్టల్‌లో చేరవచ్చును.
★ 1,2,3 తరగతులకు A/c Class Room సౌకర్యం కలదు.
★ ఎలిమెంటరీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ సదుపాయం మరియు ఫ్యామిలీ సపోర్టు కలదు.
★ స్కూల్లో చదువుతున్న పిల్లల తలిదండ్రులకు కష్టకాలంలో వైద్య, ఆర్థిక సహాయము కొరకు కృషి చేయబడును.
★ బాలికలకు ఉచితంగా G.N.M. నర్సింగ్, INTER శిక్షణ ఇప్పించబడును.
★ B.Sc. నర్సింగ్ వారికి స్వల్ప ఫీజులతో శిక్షణ.
★ అడ్మిషన్లు జరుగుచున్నవి, సీట్లు పరిమితం, త్వరపడండి


మీ పిల్లల చక్కని భవిష్యత్ కొరకు, ఉన్నత విద్యాబుద్ధుల కొరకు, చక్కని క్రమ శిక్షణ కొరకు

మా స్కూలునందు చేర్పించండి

ఇట్లు

**రెవ.డా॥ జోసఫ్ కొడవటికంటి,** కరస్పాండెంట్

సెల్ : 9676340371, 9704255416



# ఆంధ్ర క్రైస్తవ కీర్తనల చరిత్ర

**సేకరణ: రెవ.డా॥ కె.జోసఫ్**

ఈ కీర్తనల సేకరణ, ప్రచురణ కొక చరిత్ర ఉన్నది. క్రైస్తవుల కోసం 1848లో పురుషోత్తమచౌదరి విల్వ్యండాసన్ గార్ల కీర్తనలు సేకరించి శ్రీకాకుళంలో ప్రచురించారు. మూడవ ముద్రణ 1886లో జరిగింది. పురుషోత్తమ చౌదరి గారివి 78, విల్వ్యండాసన్, పులిపాక జగన్నాతగార్ల కీర్తనలు కొన్ని చేర్చబడినవి.

రామాయపట్నంలో క్లౌదొరగారి కృషితో ప్రింటింగ్ ప్రెస్ స్థాపించబడింది. అందువల్ల 1880లో మరొక కీర్తనల గ్రంధము ముద్రింపబడింది. క్లౌదొర అందరి కొరకైన వర్తమానము" అనే 20 కీర్తనల పుస్తకము ముద్రించారు.

1885లో వాటర్బరి అనే దొర మద్రాసులో కీర్తనలకు ఒక పుస్తకాన్ని 1887లో డౌని మిస్సమ్మ మరొక పుస్తకాన్ని ముద్రించారు. దీనికి 'డౌని' కీర్తన పుస్తకమని పేరు ఇందులో ఇంగ్లీషు పాటలు కొన్ని తెలుగు తర్జుమాతో కలిపారు.

1888లో డబ్లు, డబ్లు స్టీవెన్సు పురుషోత్తమచౌదరి గారి 80 పాటలతో ఒక పుస్తకము ప్రచురించారు. 1890 కర్టిస్‌దొర బుల్లార్డు దొరలు ఒకపుస్తకము ప్రచురించారు. కొంతకాలానికి తెలుగువారు వారినికలసి ఒక పుస్తకం ఉండాలని పెద్దలందరూ యోచించి 1937లో "ఆంధ్ర కీర్తనలు" అనే పుస్తకాన్ని ప్రచురించారు.

పురుషోత్తమ చౌదరిగారి చరిత్రను మేము ముందే ప్రచురించియున్నందున రెవ.డాసన్. గారిని గురించి వ్రాస్తాము.

ఇండియాలో ఇంగ్లాండు దేశీయులు ఈస్ట్ ఇండియా అను వ్యాపారసంస్థను ప్రారంభించినపుడే క్రైస్తవమతము విశాఖపట్టణంలో స్థాపితమైనది. కంపెనీవారు వారి ప్రార్ధనలకై పాస్టర్లను ఇంగ్లాండు నుండి వెంట తెచ్చుకున్నారు. మరియు రెవ. విలియం డాసన్ ముఖ్యుడు.

ఈయన చేతిలో సితార పట్టుకొని భారతీయ వస్త్ర ధారణతో స్వచ్ఛమైన తెలుగులో క్రైస్తవ భక్తి గీతాలను 'విశాఖ'వీధులలో ఏమీ లేదు సుమీ జగములో –యేసుని ప్రేమసారము కన్న అని గీతాలాపన చేస్తుంటే జనం విరగబడి చూసేవారు.

ఈ దేహమునకు ప్రాణమునకు సంబంధంమించుకైనా కలదా? అని పాడుతుంటే ఈయనకీ భాష... సంగీతం ఎలా వచ్చింది అని అబ్బుర పడేవారు.

ఇంగ్లాండు నుండి లండన్ మిషన్ వారి ఆధ్వర్యమున భారతము వచ్చిన రెవరెండు జేమ్సుడాసన్, మార్సియన్ బర్బిలాండు గారి జేష్టకుమారుడు జనవరి 16, 1886లో విశాఖలో జన్మించాడు. తన తమ్ముడు జన్మించిన తరువాత అనాధలయిన ఈ సోదరులు నానా కష్టాలు పడ్డారు. బ్రెట్ అనే సైన్యాధికారి వీరిని చేరదీసాడు. డాసన్ తెలుగుభాష, హిందీ, తమిళ్ భాషలలో పాండిత్యం సంపాదించి వాటిలో కవిత్వం వ్రాయటం మొదలుపెట్టాడు. ఈయన ఫిడేల్ మీద సితార మీద భక్తిగీతాలు తెలుగు బాషలో ఆలాపిస్తుంటే ప్రజలు తన్మయులైపోయేవారు. లండన్ మిషన్ వారు ఆయనను మిషనరీగా చేర్చుకొన్నారు.

క్రీస్తుని వెంబడించటంతో క్రైస్తవ్యమునకు వ్యతిరేకుల వలన కల్గిన కష్టాలు, చెప్పలేని కుటుంబ బాధలు ఎదురైనవి అందువలన ఆయన యేసు వైపు చూచుచు ప్రయాణం సాగించాడు. భయము నొందకుము క్రైస్తవ సహోదరా యింకా భయము నొందకుము. హృదయనాధుడగు క్రీస్తు... అని వ్రాసుకున్నాడు.

ఒకనాడు క్రైస్తవ వివాహము జరిపిస్తూ అందుకు తగిన పాటలేదని కోరి యున్నానని యేసుప్రభువు కోరుకొని యున్నాము. సాదకల్యాణ గుణము సన్నిది నీ సన్నిధిని

అని వ్రాశాడు. ఎంతకాలము జీవించినప్పటికి మరణించక తప్పదు ఆత్మ దానినను గ్రహించిన దేవుని దగ్గరకు పోక తప్పదు. క్షణమైన ఈ జీవితాని కెందుకింత భ్రమ ఎందుకీ పాట్లు అని పదరే సహోదరులారా... అనే గీతం వ్రాశాడు. పురుషోత్తముచౌదరి ఎవరు భాగ్యవంతు లౌదు రవణిలోపల అని వ్రాస్తే, దాసన్‌గారు "వారు భాగ్యవంతులౌదురు" అని వ్రాశాడు.

ఒక ప్రక్క సంఘకాపరిగా సువార్తికునిగా సేవచేస్తూనే మరొక ప్రక్క నూతనముగా తయారవుచున్న క్రైస్తవ సమాజానికి కావలసి సంగీతం సమకూర్చుతుండేవాడు. పురుషోత్తమ చౌదరి, గొల్లపల్లి నతానియేలు రచించిన పాటలు ఆ ప్రాంతానికే పరిమితమయ్యాయి. అందువలన తన కీర్తనలు పులిపాక జగన్నాథుగారి కీర్తనలు మొత్తం కలిసి ఒక పుస్తక రూపం కల్పించాడు. 30 సంవత్సరాలు అవిశ్రాంతమైన సేవతో శరీరం నీరసించి ఒక్కిపోయాడు. 59 సంవత్సరాల వయస్సులో తెలుగుదేశంలో ఎనలేని సేవ చేసిన 'దాసన్'ని చూడటానికి ప్రజలు తండో పతండాలుగా వచ్చేవారు. తను పుట్టిన దేశం సేవ చేసిన భారతదేశంలోనే చనిపోవటానికి ఆశపడ్డాడు. అయినా ఇంగ్లాండు వెళ్ళి కొంత విశ్రాంతి తీసికొని రావలెనన్న ఆలోచన ఉన్నది. వైద్యులు, భార్య పట్టుపట్టటంతో ఇంగ్లాండు దేశము బయలు దేరాడు. ఆనాటి ప్రయాణసదుపాయాలలో ఇంగ్లాండు దేశము చేరాలంటే నెలపట్టేది. తెరచాప ఓడలో ప్రయాణం మధ్యలో ఆయనకు తీవ్ర అస్వస్థత ఏర్పడినది. ఓడలోనున్న ప్రభువు బిడ్డలు ఎందరో ప్రార్థించారు. కాని 1875లో నెల 5వ తారీకున ఆయన తన తుది శ్వాస విడిచి తను ప్రేమించి గీతాలాపన చేసిన యేసయ్య సన్నిధిలో స్తోత్రగీతములు పాడటానికి వెళ్ళాడు. ఆయన శరీరాన్ని ఓడలోని భక్తులు జలసమాధి చేసారు.

ఈ భక్త కవి జ్ఞాపకార్థము శ్రీకాకుళంలో ఒక విభాగానికి దాసన్‌పేట అని పేరుపెట్టారు. ఆంధ్రక్రైస్తవ కీర్తనలు పుస్తకంలో ఈయన రచించినవి 14 గీతములున్నవి.

## పాఠకులకు గమనిక

**'పరిశుద్ధత'** మాసపత్రికను మీరు ఎంతగానో ఆదరిస్తున్నందుకు మీకు మా కృతజ్ఞతలు. పత్రిక కావాలని అనేకమంది ఉత్తరాల ద్వారా, ఫోన్స్ ద్వారా అడుగుతున్నారు. "మీ పత్రిక ఫలానా చోట చూశాము. మీ పత్రిక చాలా బాగుందండీ, మా అధ్యాత్మిక జీవితానికి ఎంతో మేలుకరంగా ఉంది. దయచేసి మాకు కూడా పంపండి. మేము చందా కడతాము" అని అడుగుతున్నారు. అలా అడిగిన వాళ్ళందరికీ పంపాలంటే ఇప్పుడు చందా కట్టకుండా ఉచితంగా పత్రిక పొందుతున్న వాళ్ళందరికీ ఆపాలి. అందుకనే గత నెలలో పత్రికతో పాటు "పత్రిక కావాలా? వద్దా?" అనే విషయం పోస్ట్‌కార్డ్ ద్వారా తెలియజేయమని పోస్ట్‌కార్డ్ పంపించాము. అందువలన పోస్ట్‌కార్డ్ తిరిగి మాకు పంపని వాళ్ళందరికీ వరుసక్రమంలో పత్రిక ఆపివేయబడుతుంది. పత్రిక కావలసిన వాళ్ళు ఫోన్‌ద్వారా కాని, పోస్ట్‌కార్డ్ ద్వారా కాని తెలియజేయగలరు. నేటి పరిస్థితులలో పత్రిక నిర్వహణ చాలా వ్యయప్రయాసలతో కూడుకొని ఉన్నప్పటికీ, కేవలం విశ్వాసము ద్వారానే ఈ పత్రిక నిర్వహించగలుగు తున్నాము. అయితే పాఠకులు చందా కట్టడం తమ బాధ్యతగా గుర్తించాలి. ఎందుకంటే మీరు చందా కట్టటం వలన ఇంకా అనేకమందికి పత్రిక పంపడానికి సాధ్యమవుతుంది. సంవత్సరమంతటికీ కలిపి కేవలం 200/- రూపాయలు అన్నది ఎన్నతగినది కాదు. కావున పాఠకులు సహృదయముతో ఆలోచించి చందా కట్టవలసినగా ప్రభువు పేరట వేడుకొనుచున్నాను.

**- ఎడిటర్**



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

# హవ్వ

ఆదిలో దేవుడు భూమ్యాకాశములను సృజించాడు. అంతేకాదు సూర్యుడు, చంద్రుడూ, జంతువులూ, పక్షులు, చెట్లూ, చేపలు కూడా సృష్టించాడు. వీటన్నిటినీ ఏలడానికి నరులనూ సృష్టించాడు. దేవుడు తన పోలిక చొప్పున తన స్వరూపమందు నరుని సృజించాడు. (ఆది 1:27) నరుడు ఒంటరిగా ఉండడం మంచిది కాదని, వానికి సాటియైన సహాయంగా (2:18) స్త్రీని సృష్టించాడు. అతనికి గాఢనిద్ర కలుగజేసి అతని ప్రక్కటెముకలలో ఒకటి తీసి దానిని స్త్రీగా నిర్మించాడు. ఇది నరునిలో నుండి తీయబడింది గనుక "నారి" అనబడుతుందని అన్నాడు ఆదాము. ఆ తరువాత ఆమెకు "హవ్వ" అని పేరు పెట్టాడు. ఎందుకంటే భూమి మీదనున్న జీవము గల ప్రతివానికి ఆమె తల్లి!

భూమిమీద మొట్టమొదట జీవించిన పురుషుడు – ఆదాము! భూమి మీద మొదటి స్త్రీ – హవ్వ!! వీరిద్దరికి దేవుడు ముందుగానే వసతులు ఏర్పరిచాడు. పగలూ, రాత్రి, సూర్యుడు, చంద్రుడు, సముద్రాలు, నదులూ, చక్కని దృశ్యాలు, చల్లని గాలులూ, సంధ్యా సమయాలూ, ఉషోదయాలు, ఒకటేమిటి ఆనందాలూ, సంతోషాలు, సుఖాలు ఇలాంటివే తప్ప మరొకటి ఎరుగని ప్రపంచం అది! దుఃఖము, వేదన, కష్టాలు, కన్నీళ్ళు, సమస్యలు, అవసరాలు, అవేవి ఉండవక్కడ! అసలు అవంటే ఏంటో కూడా తెలియదు.

అలాంటి అందమైన ప్రపంచంలో ఏదేను తోట ఒకటి నిర్మించి అందులో వారిని ఉండమన్నాడు. తోటనిండా పచ్చని వృక్షాలు మధురమైన ఫలాలు, కావలసినన్ని తినొచ్చు! సంధ్యా సమయంలో చల్లపూట దేవుడు వారి దగ్గరకు వచ్చి వారితో కలసి సంతోషించే సమయం ఎంత ఆనందకరమైనది! దానిని వర్ణించడం ఎవరి తరం!! ఇంతటి అందాలూ, ఆనందాలు వారిద్దరూ కలిసి పంచుకున్నారు. హక్కులు, అధికారాలు వారే అనుభవించారు.

ఇలాంటి అందమైన, ఆనందమైన పరిస్థితులు దేవుడు వారిద్దరికీ – పురుషునికి, స్త్రీకి సమానంగానే ఇచ్చాడు. స్త్రీకి తక్కువ లేదు, పురుషునికి ఎక్కువ లేదు. తమ సృష్టికర్త దేవునితో సంబంధ బాంధవ్యాలు ఇద్దరికి సమానమే! స్త్రీకి పురుషునిపై అధికారము లేదు, పురుషునికి స్త్రీపై హక్కు లేదు. ఇలాంటి నిష్కల్మషమైన, నిర్దోషమైన, నిష్కపటమైన, అందమైన, ఆనందమయమైన జీవితాల్లోకి యుక్తిగల సర్పం ప్రవేశించింది.


"ఇది నిజమా?" అంటూ హవ్వతో సంభాషణ మొదలు పెట్టింది. దేని చెట్ల ఫలములనైనను తినకూడదని దేవుడు చెప్పాడా? అని అడిగింది. నిజమూ! అని, నిష్కపటము మాత్రమే తెలిసిన హవ్వ అమాయకంగా ఉన్నదున్నట్లే అంతా చెప్పింది. తోట చెట్ల ఫలాలన్నిటిని తినవచ్చునుగాని తోట మధ్యనున్న చెట్ల ఫలములు తింటే మాత్రం నిశ్చయంగా చచ్చిపోతారని దేవుడు చెప్పాడు అనగానే, సర్పము – మీరు చావనే చావరు గాని మీ కన్నులు తెరువబడి, మంచి చెడ్డలు తెలుసుకొని దేవతల్లాగా ఉంటారని దేవునికి తెలుసు. అందుకే తినొద్దని మీకు చెప్పాడు అనగానే హవ్వకు ఆశ పుట్టింది. నిజంగానే ఆమె కన్నులకు ఆ చెట్టు చాల రమ్యంగా దాని పండ్లు చాలా ఆకర్షణీయంగా కనబడ్డాయి. అందుకే కొన్ని పళ్ళు తను తినడమే కాక తన భర్తకూ ఇచ్చింది. అతడు కూడా తినేశాడు. ఇకనేం! సమస్యలు మొదలైపోయాయి. ఆనందాల మనస్సులలో ఆవేదనలు ప్రారంభమయ్యాయి.

ఏదైనాగాని, ప్రశాంత వాతావరణంలో పరిస్థితులు మారిపోవడానికి కారణం "హవ్వ" అదే, స్త్రీ! ఆనందాల నిలయం అల్లకల్లోలమయింది. నెమ్మది లేకుండా పోయింది. మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షఫలము తిని దిగంబరులమని కూడా తెలుసుకున్నారు. మామూలుగానే చల్లపూట దేవుడు ఏదెను వనంలోకి వచ్చాడు. ఆయన రాకను గమనించగానే పట్టలేని సంతోషముతో ఎదుర్కొనే ఆదాము, హవ్వ ఇప్పుడు భయపడి దాగుకోవడానికి స్థలం

వెదుక్కోవలసి వచ్చింది. నీవు తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని దేవుడు వారితో చెప్పినట్టు నిజంగానే వారు ఆత్మీయంగా చచ్చిపోయారు. అందుకే ఇప్పుడు దేవునితో సంబంధ సహవాసాలు తెగిపోయాయి. బాధ్యతలూ, బరువులూ అన్నీ మీద పడిపోయాయి.

ఆయన ఇచ్చిన శాపాల భారం మోసుకొంటూ తమకు అత్యంత ప్రియమైన నివాసస్థలం ఏదెను తోటను విడిచి వెళ్ళారు. తమ బ్రతుకు తెరువును వారు వెదుక్కోవలసి వచ్చింది. "నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు" అనే శాపకారణంగా తన ఆహారం కొరకు శ్రమపడాల్సి వచ్చింది. "నీవు వేదనతో పిల్లలను కందువు" అనేది స్త్రీకి శాపం. హవ్వ కొన్నాళ్ళకు గర్భవతియై కుమారుని కనింది. తన శాపకారణంగా భయంకరమైన వేదనతో బిడ్డను కనినా, దేవునికి విరోధంగా పాపం చేసాననే పశ్చాత్తాపం ఆమెలో కలిగిందో ఏమో, తన వలనే ఆదాము చెమట కారుస్తూ శ్రమ పడుతున్నాడని బాధ కలిగిందేమో కూడా! అందుకే తనకు కుమారుడు పుట్టినపుడు "యెహోవా దయవలన నేనొక మనుష్యుని సంపాదించుకొన్నానని దేవుని కొనియాడింది. అప్పటివరకు దేవుని ఆజ్ఞను మీరి తను చేసిన తప్పుకు కుమిలిపోతూవున్న హవ్వ ఇప్పుడు తనకు "దేవునిదయ" తన మీద కలిగినందుకు సంతోషించింది. తనకు కలిగిన శాపపు వేదన మరచిపోయింది. అలాగే మరొకసారి గర్భవతియై హేబెలుకు జన్మనిచ్చింది. ఇద్దరు కుమారులతో ఆనందించబోయిన ఆమెకు విఘాతం కలిగింది. దేవునికి బలులు అర్పించినపుడు హేబెలు అర్పణ అంగీకరించబడింది. కయీను అర్పణ తిరస్కరించబడింది. అందుకే కయీనుకి కోపం వచ్చి హేబెలును చంపేసాడు. కయీను శాపగ్రస్తుడయ్యాడు. మరికొంతకాలానికి హవ్వకు మళ్ళీ ఒక కుమారుడు పుట్టాడు. అప్పుడు కూడా హవ్వ దేవుని దయను మరచిపోలేదు. హేబెలుకు బదులుగా దేవుడు నాకు మరియొక కుమారుని ఇచ్చాడని అతనికి షేతు అని పేరు పెట్టింది. షేతుకు కూడా కుమారుడు పుట్టాడు. అతనికి ఎనోషు అని పేరు పెట్టారు. అప్పుడే యెహోవా నామమున ప్రార్థన చేయడం ప్రారంభమైంది.

దేవుని స్వరూపమందు ఆయన పోలిక చొప్పున స్త్రీనిగాను పురుషునిగాను సృజించాడు. (ఆది 1:27) ఆదాముకు సాటియైన సహాయంగా ఆమెను చేసాడు (2:21) అందమైన ప్రపంచంలో ఆనందకర పరిస్థితులను కలిగించి ఆదాముతో పాటుగా ఆమెకు కూడా ఇచ్చాడు. దేవుని సహవాసమూ ఆమెకు సమానంగానే దొరికింది. అన్నీ ఆనందంగా అనుభవిస్తున్న ఆమె తప్పటడుగు వేసింది. ఆయన శాపానికి గురయింది. తనతో పాటు తన భర్తకూ శాపాన్ని తెచ్చింది. ఆనందాల నిలయం సమస్యల వలయంగా మారింది. దీనంతటికి కారణం హవ్వ అని ఇప్పటికీ ప్రపంచం ఆమెను తప్పుపడుతుంది. నిజమే "సర్పం తన కుయుక్తిచేత హవ్వను మోసపరచింది. అందుకే మనస్సులు చెరుపబడి క్రీస్తు యెడలనున్న సరళత నుండి పవిత్రత నుండి తప్పిపోవునేమో" అని అపోస్తులుడైన పౌలు కూడా భయపడుతున్నాడు (2కొరింథి 11:3) ఆదాము మోసపరచబడలేదుగాని హవ్వ మోసపరచబడి అపరాధములో పడెను (2తిమోతి 2:14) అంటాడు. స్వస్థబుద్ధి కలిగి విశ్వాస ప్రేమ పరిశుద్ధతలయందు నిలకడగా ఉండాలని పౌలు కోరుతున్నాడు. (15వ) అసలు సహాయంగా ఆదాము ప్రక్కన హవ్వను నిలబెట్టే వరకు తను సృష్టించిన ప్రపంచం మీద సంపూర్ణ ఆధిపత్యం ఆదాముకు దేవుడు ఇవ్వనేలేదు. అందుకే తప్పంతా హవ్వ చేసిందని మనమేదో నిష్కల్మషంగా వుండగలమని అనుకొని జాగ్రత్తగా వుండక, ముందు మనల్ని మనం జాగ్రత్త పరచుకోవడం ముఖ్యం. హవ్వను చూచి మంచి పాఠం నేర్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆమె అమాయకంగా తప్పుచేసినా మనం అంతా తెలిసివుండీ తప్పు చేయడం మరింకెంత తప్పు? ఆలోచించవలసిందే! హవ్వకు దేవుని శాపం కలుగగానే ఆయన దయకోసం ఎంత కనిపెట్టింది? శపించిన దేవునిపై కోపం ఉంచుకోకుండా చిన్నబిడ్డ మనస్తత్వంతో ఆయన దయను వెదకింది. ఆయన శాపఫలితంగా కలిగిన "మిక్కిలి హెచ్చించబడిన గర్భవేదనతో" (ఆది 3:16) కయీనును కని యెహోవా దయవలన నేనొక మనుష్యుని సంపాదించుకొన్నానని (4:11) అంటుంది. షేతును కనినపుడు కూడా కయీను చంపిన హేబెలుకు ప్రతిగా దేవుడు దయచేసెనని (4:25) చెప్పింది. ఆ తరువాత ఇంకా హవ్వ కుమారులను కుమార్తెలను కనినట్టు చూస్తున్నాము. హవ్వ తప్పు చేసినా వెంటనే తెలుసుకొని ఆయన ఇచ్చిన శాపాన్ని మౌనంగా భరిస్తూ దేవుని దయకొరకు కనిపెట్టినట్లు ఆయన పాదాల చెంతకు త్వరపడి తిరిగిరావడం మనం నేర్చుకోవలసిన గొప్ప పాఠం!!



బ్రదర్ కె.సామ్రాట్

12

# ఏడు సంఘాలు

## ఫిలదెల్ఫియ సంఘము

**(విశ్వాస సంఘము. ప్రకటన 3:7-13)**

"నీవు నా ఓర్పు విషయమైన వాక్యమును గైకొంటివి గనుక భూనివాసులను శోధించుటకు లోకమంతటి మీదికి రాబోవు కాలములో నేనును నిన్ను కాపాడెదను"(10వ) ఫిలదెల్ఫియ సంఘం సహనంతో దేవుని వాక్యాన్ని గైకొంది. వాక్యాన్ని గైకొనటంలో చూపించిన ఓర్పు మరెవరూ చూపించలేదని భావము. ఎవరైతే వాక్యాన్ని గైకొంటారో వారు కూడా ఫిలదెల్ఫియలా స్థిరులుగా ఉంటారు. శోధన శ్రమ రాబోతుంది. ఆ శ్రమకాలంలో ఈ సంఘం ప్రభువు చేత కాపాడబడుతుంది. శ్రమల్ని సంఘం చూడకుండా ప్రభువు కొనిపోవచ్చు. యోహాను కూడా శ్రమలో వాక్యాన్ని ఓర్పుతో గైకొన్నాడు(1:19) ఈ రోజు కూడా కొన్ని కమ్యునిష్టు దేశాల్లో విశ్వాసులు శ్రమలు అనుభవిస్తున్నారు, చంపబడుతున్నారు. వీరంతా స్ముర్న వారివలె జీవకిరిటాన్ని సంపాదించుకుంటారు. రాబోవు శ్రమలకాలం అన్నది ఆనాటి రోమా చక్రవర్తులు సంఘాన్ని పెట్టిన శ్రమలు, చిత్రహింసలు అని పండితుల అభిప్రాయం.అందుకే ప్రభువు నీవు శ్రమల్ని చూడవు, శ్రమల కాలానికి ముందే కొనిపోతాను. కాపాడతానని చెప్తున్నాడు. క్షణకాలంలో సంఘం ఎత్తబడుతుంది. విశ్వాసులు అమర్త్య తను ధరిస్తారు. వారు ఆయనతో కూడా మహిమలో జీవిస్తారు. మహిమకరమైన శరీరాలతో ఆయనవలె ఉంటారు. ఆయన్ని ఆశ్రయించినవారు శ్రమలకాలం నుండి తప్పించబడ్తారు. ప్రభువే వారిని కాపాడతాడు. శ్రమల కాలంలో దేవుడు ఎడబాయడన్న నమ్మిక మనకు ధైర్యాన్నిస్తుంది.

"నేను త్వరగా వచ్చుచున్నాను, ఎవడును నీ కిరీటమును అపహరింపకుండునట్లు నీకు కలిగిన దానిని గట్టిగా పట్టు కొనుము"(11వ). పై పదో వచనానికి ఈ 11వ వచనానికి ఎంతో దగ్గర సంబంధమున్నది. శోధన కాలానికి ముందే వచ్చేస్తాను. అదీ మరి తొందరగా అని చెప్తున్నాడు. ఇది శ్రమల్లో ఉన్నవారికి గొప్ప ఆదరణ. ఎఫెసు సంఘం (2:5) పెర్గము సంఘం (2:16), సార్దీస్ సంఘం (3:3)లలో, త్వరగా వస్తున్నాను. జాగ్రత్త అని గద్దించి హెచ్చరించాడు గాని ఫిలదెల్ఫియ సంఘానికి వాగ్దానంగా యిస్తున్నాడు. ఎవడును నీ కిరీటమును అపహరింపకుండునట్లు చూచుకో. విశ్వాసులు సంఘము యోగ్యంగా తమ తమ జీవితాన్ని భద్రపరచుకున్నప్పుడు వారు తప్పక బహుమానం పొందు తారు. "ఇక మీదట నా కొరకు నీతి కిరీటముంచబడి యున్నది. ఆ దినమందు నీతిగల న్యాయధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండా తన ప్రత్యక్షతను అపేక్షించు వారికందరికిని అనుగ్రహించును (2తిమోతి 4:8). ఒకవేళ సత్యాన్ని గట్టిగా పట్టుకోకపోతే అంటే నీకు నీవుగా గాని లేక వేరెవరి చేతనైనా గాని పాపంలోకి నడిపించబడితే, కిరీటాన్ని పోగొట్టుకుంటావు. కావున నీకు కలిగియున్నదాన్ని గట్టిగా పట్టుకో సుమీ!

"జయించు వానిని నా దేవుని ఆలయములో ఒక స్తంభ ముగా చేసెదను, అందులో నుండి వాడు ఇక మీదట ఎన్నటికిని వెలుపలికి పోడు. మరియు నా దేవుని పేరు పరలోకములో నా దేవుని పట్టణపు పేరును నా క్రొత్తపేరును వాని మీద వ్రాసెదను"(12వ) జయించువానికి 5 వాగ్దానా లున్నాయి. ఎవడైనను దేవుని ఆత్మ సహాయం ద్వారా జయిం చగలిగితే వాడు ఈ ఐదింటిని స్వతంత్రించుకుంటాడు. మొదటిగా అతడు దేవుని మందిరమలో స్థంభంగా ఉంటాడు. స్థంభం బలానికి సుస్థిరతకు నిశ్చలత్వానికి గుర్తుగా ఉంది.

సొలొమోను కట్టించిన మందిరములో రెండు స్థంభాలున్నాయి (1రాజులు 7:21) యెరూషలేము సంఘానికి యోహాను, యాకోబు (ప్రభువు సోదరుడు) పేతురు స్థంభాలుగా ఉన్నారని, గలతి. 2:9లో పేర్కొనబడింది. శత్రువులకు వ్యతిరేకముగా నిలబడి సువార్త చాటించటానికి దేవుడు యిర్మీయాను, ఇనుప స్థంభముగాను, ఇత్తడి గోడగాను చేస్తానని ధైర్యపరుస్తున్నాడు (యిర్మీయా 1:18). యీలాగున దేవుని ఆలయములో శాశ్వతమైన స్థానాన్ని యిస్తానని ప్రభువు చెపుతున్నాడు. జయించేవాడు అందులో నుండి అనగా దేవుని మందిరములో నుండి ఎన్నటికినీ వెలుపలికి పోడు. యిది రెండో వాగ్దానం. చిరకాలము నేను యెహోవా మందిరములో నివాసం చేతును అని దావీదు (కీర్తనలు 23:6) పేర్కొన్న ట్లుగా, జయించువాడు యేసుక్రీస్తునందు భద్రము చేయ బడతాడు. జీవగ్రంథములో నుండి వాని పేరెన్నడును తుడుపు పెట్టబడదు (ప్రకటన3:5). వారు క్రీస్తుతో కూడా దేవుని యందు భద్రము చేయబడ్డవారు కనుక వారు బయటకు పోయే అవకాశం ఎన్నటికీ లేదు. దేవుని పిల్లలందరినీ ప్రోత్సహించటానికి ప్రభువు మరోసారి ఈ వాగ్దానమిస్తూ నీవు నా సొత్తు అని వివరిస్తున్నాడు. అలా జయించేవాని మీద మూడు పేర్లు రాస్తాడు 1) దేవుని పేరు 2) దేవుని పట్టణము పేరు 3) ప్రభువైన యేసునామము. పాత నిబంధనలో దేవుని పేరు యెహోవా, అంటే ఉన్నవాడు, అనువాడు (నిర్గమ 3:14) అనే పేరుతోనే దేవుని ప్రజలకు ప్రత్యక్షమయ్యాడు. పరలోకంలో మనం కూడా నొసళ్ళయందు దేవుని నామాన్ని కలిగియుంటాము "ఆయన దాసులు ఆయనను సేవించు ఆయన ముఖ దర్శనము చేయు చుందురు. ఆయన నామమును వారి నొసళ్ళయందుండును" (ప్రకటన 22:4). దేవుని పట్టణము పేరు నూతన యెరూష లేము "ఆత్మవశుడనైన నన్ను యెత్తైన గొప్ప పర్వతము మీదికి కొనిపోయి, యెరూషలేము అను పరిశుద్ధ పట్టణము దేవుని మహిమగలదై పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగివచ్చుట నాకు చూపెను" (21:11), (హెబ్రీ. 12:22) అని యోహాను వివరిస్తున్నాడు. ఈ నూతన యెరూషలేము భవిష్యత్తులో పరిశుద్ధుల నివాసంగా ఉండబోతుంది. ఈ పట్టణం పేరు జయించే వారి మీద రాయబడుతుంది. చివరికి ప్రభువైన యేసునామం. యేసు అనగా రక్షకుడని అర్థం. ఆయన తన మరణ పునరుత్థానముల ద్వారా మనకు రక్షకుడయ్యాడు. "వ్రాయబడిన యొక నామము ఆయనకు కలదు. అది ఆయనకేగాని మరి ఎవనికిని తెలియదు" (19:12). "ఆయన నామము, ఆయన తండ్రి నామము నొసళ్ళ యందు లిఖింపబడియున్న నూటనలువది నాలుగు వేలమంది ఆయనతో కూడా ఉండిరి" (14:1). గనుక నేడు మనము యేసుప్రభువు పిల్లలుగా (క్రైస్తవులుగా) పిలువబడుట ఎంతో మంచిది. ఇది తప్ప మరి వేరేనామం మనకు అక్కర్లే దని ఆత్మ చెప్పుచున్నాడు. ఎంతో గంభీరమును, ఆదరణ పూరితములైన ఈ 5 వాగ్దానాలు ఫిలదెల్ఫియలోని పరిశుద్ధుల కియ్యబడినవి. కావున విశ్వాసులమైన మనము లోక భ్రమలను ఎదిరించి జయించుదుముగాక! **(సశేషం)**


## ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్

**మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు-ఇంగ్లీషు ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లోపీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములు, తెలుగు క్రైస్తవ సినిమాలు, బైబిల్ వాల్‌పేపర్స్, తెలుగు క్రైస్తవ పుస్తకములు, క్రైస్తవ వివాహ వేదిక, మీ ప్రార్థన అవసరతల కొరకు ప్రార్థనా గది... ఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి... www.onlinetelugubible.net**

**www.onlinetelugubible.net**

# దేవుడు - సిరి

మానవుని జీవితం అతని శరీరాకృతిని బట్టి కాక మానవ మనస్సుతో నడిపించబడుతుంది. ఈ మనస్సు మనం ఇచ్చే తర్ఫీదును బట్టి నడుస్తుంది. మనం అంటే కనపడే గుడారం (శరీరం) నందు అంతర్గతమై ఉంటుంది.

మన కంటితో కనబడని మనస్సు ఈ కనపడుతున్న సృష్టిని అంటే కంటికి కనపడుతున్న వాటిని బట్టి మనం మన జీవితాన్ని నిర్దేశించుకుంటున్నాము. విశ్వాసం అనేది మన కంటికి కనపడని వాటిని చూడగలగటం. ఈ లోకంలో ఉన్నది చూపించు నేను నమ్ముతాను అంటారు. నువ్వు చూడలేనివి చూడగలగటమును బట్టి మన జీవితం నడిపించబడుతుంది. మనం నమ్మిన వాటిని మనం ప్రేమిస్తాము. మీరు దేవునికిని సిరికిని దాసులుగా ఉండనేరరు అని యేసుప్రభువు చెప్పారు. ఇందులో రెండు విషయాలు ఉన్నవి. ఒకటి దేవుడు – మనం కంటితో చూడలేము. రెండవది సిరి – దీనిని మనం చూస్తాము. డబ్బు ఎందుకు పనికివస్తుంది? సౌఖ్యాన్ని ఇవ్వ గలదు. ధైర్యాన్ని పుట్టించగలదు. హోదా ఇవ్వగలదు. కాని అది మన ప్రాణాన్ని కాపాడలేదు. జీవితాన్ని పొడిగించలేదు. నెమ్మదిని మన హృదయములోను మన ఇంటిలోను, సమాజములోను స్థిరంగా నిలుపలేదు. డబ్బు ఈ నాటి అవసరాలకు తగినంత మనకున్నా ఇంకా కావాలని ఎందుకు కోరు కుంటారు. రేపటికి కూడా సరిపోయేటంత ఉంటే ఇంకా ఎందుకు తాపత్రయము. అంటే వచ్చే సంవత్సరానికి…. సరే వచ్చే సంవత్సరానికి సరిపోయినంత ఉందికదా! ఇంకా ఎందుకు అంటే నా సంతానము కొరకు అంటారు.

సిరి వద్దు – దేవుడు కావాలి. అంటే ఇప్పుడు చేతిలో ఏమీ డబ్బులు లేవే, బ్యాంక్‌లో కూడా లేవే అనుకుంటే ఆయన ఉన్నాడుగా! అవును నా అవసరాలు అన్నీ తీర్చేవాడు. నిజంగా అన్నీ అవసరాలు తీర్చుతాడా అనే ప్రశ్న? అది అవిశ్వాసం. అవిశ్వాసాన్ని విశ్వాసాన్ని మనమే పరీక్షించుకోవాలి. ఇంతకు ముందు యేసును ఎరుగనివారు ఆయనను నమ్ముకుంటే బాహ్యాచారాలలో ఆయనను నమ్ముకున్నామని జనులకు చూపిస్తాము. అంటే బాప్తిస్మము తీసుకోవడం, బొట్టుపెట్టుకోక పోవడం, చర్చికి వెళ్ళడం మొదలైనవి. యేసుప్రభువును విశ్వసించిన కుటుంబంలో జన్మించి మీరు యేసును నమ్ము కున్నామని ఎలా చూపిస్తారు? యేసును వ్యక్తిగతముగా ఎరుగుట ద్వారా ఆయనతో ఎదుగుట ద్వారా మన జీవితంలో, కుటుంబంలో యేసు నెరవేర్చిన కార్యాల ద్వారా, చివరిది మొదటిది మన వనరులను బట్టి, నిల్వలను బట్టి కాక దేవుని యందు విశ్వాసముతో దేవుని పేరిట ఇతరుల స్వభావమును బట్టి మనం సిరికి దాసులుగా లేము, దేవునికి మాత్రమే దాసులము అని క్రియా రూపంలో చూపిస్తాము.

మన దగ్గర ఉన్న కొద్దిలో అంటే లేమిలో నుండి ఇతరులకు ఎందుకిస్తామంటే మనకు ఇచ్చేవాడు ఇస్తున్నవాడు సర్వసమృద్ధి గల దేవుడు. ఆయన మనలను ఎన్నడు సిగ్గుపడనియ్యడు. ప్రపంచంలో రెండు రకాలుగా మనుష్యులు జీవిస్తున్నారు. డబ్బు ఎలా సంపాదించాలి? అని ఒకటోరకం వారు. మన డబ్బు, మన శక్తి, మన ఆలోచన ఎవరికి సహాయ పడుతుంది? అని ఆలోచించేవారు రెండవరకం.

యేసు తండ్రియైన యోసేపు కష్టపడి పనిచేస్తేనే కాని జీవనము సాగనివాడు. ఓరోజు ఆకస్మికంగా అతని ఇంటికి ముగ్గురు ధనవంతులు రాజులవంటి వారు వచ్చి యేసుకు మ్రొక్కి కొంత బంగారం ఇచ్చి వెళ్ళారు. బంగారం ఎందుకు? ఆ రాత్రే వారి ప్రయాణం నిర్దేశించబడింది. చాలా దూర ప్రయాణం. ఐగుప్తు ప్రయాణం యోసేపు నిర్ణయించుకోలేదు. దేవుడు నిర్ణయించి ముందుగా వారి ఖర్చులకు డబ్బు పంపిం చాడు. ఈ లోకంలోకి మనం రావాలని కోరుకొని మనం జన్మించలేదు. దేవుని వలన ఈ లోకంలోనికి మనం పంప బడ్డాము. తిరిగి మన్నై పోయేటంత వరకు మన జీవితం దేవుని ప్రణాళికలో ఉన్నది. ఆయన కోసం ఎదురుచూస్తూ – ఇతరు లకు ఆయన పేరుమీద ఇస్తూ జీవించే జీవితం కన్నా నెమ్మదైన జీవితం ఎక్కడ చూడము. ఇతరులకు ఇచ్చే కొలది హృదయం విశాల పరచబడుతుంది. ఆ విశాలత దేవుని వద్దకు ఆలంబన మవుతుంది. ఆయన కిష్టులైన మనుష్యులకు భూమి మీద సమాధానము కలుగుతుంది.

# బైబిలు కథలు - యోసేపు

పిల్లలూ బాగున్నారా? స్కూల్స్ తెరిచారు కదా! ఇక నుండి మీకు క్లాసులు, హోంవర్క్, ఆటలు. మీరు చాలా బిజీ అవుతారు కదా! అయినప్పటికీ మనం దేవున్ని మరిచిపోకూడదు. ప్రతిరోజూ బైబిలు చదవటం, ప్రార్థన చేసుకోవడం మరిచిపోకూడదు. మరి మనం కథలోకి వెళ్దాము.

యాకోబు పద్దనరాము నుండి బయలుదేరి తన అన్నయైన ఏశావు 400 మందితో తనను ఎదుర్కొనడానికి వస్తున్నాడని దూతల ద్వారా తెలుసుకొని తన భార్యలు, పిల్లలు దాస దాసీలతో ఏశావును సమీపించెను. ఏశావు, యాకోబును కౌగిలించుకొని ముద్దుపెట్టుకొనెను. తరువాత ఇద్దరు సంతోషముతో ఎవరి ఇంటికి వారు ప్రయాణమైరి. అప్పుడు యాకోబు షెకెములో గుడారాలు వేసుకొని అక్కడ సుక్కోతులో తన కొరకు ఒక ఇల్లు కట్టించుకుని నివసించుచుండెను.




షెకెము వారితో చాలా ఇబ్బందులు పడెను. ఆ తరువాత యాకోబుకు దేవుడు చెప్పిన ప్రకారము బేతేలునకు ప్రయాణమాయెను. అప్పుడు రాహేలు గర్భవతి. దారి మధ్యలోనే ఆమె కుమారుని కని అతని పేరు బెనోని అనెను. యాకోబు అతనికి బెన్యామీను అని పేరు పెట్టెను.

అలా యాకోబునకు మొత్తం 12 మంది కుమారులు, ఒక కుమార్తె కలిగెను. వారిలో రూబేను, షిమ్యోను, లేవి, యూదా, ఇశ్శాఖారు, జెబూలూను అను ఆరుగురు కుమారులును, దీనా అను కుమార్తెయు లేయాకు పుట్టారు. యోసేపు, బెన్యామీను రాహేలుకు పుట్టారు. దాను, నఫ్తాలి రాహేలు దాసియైన బిల్హాకు పుట్టారు. గాదు, ఆషేరు లేయ దాసియైన జిల్పాకు పుట్టారు. యోసేపు తన సహోదరులతో ఉంటూ వారి చెడుతనమును గురించి తన తండ్రికి చెప్తుండేవాడు. అందరిలో యోసేపు అంటే యాకోబుకు చాలా ఇష్టం అందుకని అతనికి ఒక విచిత్రమైన నిలువుటంగీ కుట్టించెను, అయితే అతని సహోదరులకి కోపము కలిగించెను. యోసేపుకు 17 ఏళ్ళ వయస్సు ఉన్నప్పుడు ఒక కల కని తన అన్నలతో చెప్తాడు. కలలో అందరము పనలు కట్టుచుండగా నా పనకు మీ పనలు సాష్టాంగపడ్డాయి అని చెప్తాడు. అది విని అతని అన్నలు మా అందరి కంటె నువ్వు గొప్పవాడివా మేమంతా నీకు మొక్కుతామా? అని అతని మీద కోప్పడతారు. అయితే కొంత కాలానికి యోసేపు మరొక కల కని తన తండ్రితోను, సహోదరులతోను కలను గూర్చి చెప్తాడు. ఆ కలలో సూర్యచంద్రులు, 11 నక్షత్రములు తనకు సాష్టాంగపడెనని చెప్పగా, అతని తండ్రి ఏమి నేను, నీ తల్లి నీకు సాగిలపడెదమా? అని అతనిని గద్దించెను. అయితే యాకోబు ఆ విషయము గుర్తుపెట్టుకుంటాడు. ఈ విషయాలన్నిటినిబట్టి యోసేపు అన్నలు అతని మీద పగబడతారు.

ఒక రోజు యాకోబు యోసేపును పిలిచి షెకెములో మందను కాయుచున్న తన అన్నల దగ్గరకు వెళ్ళి వారి క్షేమసమాచారం తెలుసుకొని రమ్మని చెప్పి పంపిస్తాడు. యోసేపు హెబ్రోను నుండి బయలుదేరి షెకెము చేరి తన అన్నలను వెదుకుచుండగా అక్కడున్న ఒకతను వారు దోతానుకు వెళ్ళాలి అనుకుంటుండగా విన్నానని చెప్తాడు.

యోసేపు దోతానుకు వెళ్ళినప్పుడు అన్నలు కనబడతారు. అయితే దూరము నుండి యోసేపు రావడం గమనించిన అతని అన్నలు గమనించి ఆ కలలు కనే వాడు వస్తున్నాడు, వాడిని ఎలాగైనా చంపాలి అని దురాలోచన చేస్తారు. అయితే పెద్దవాడైన రూబేను దానికి ఒప్పుకొనక యోసేపును చంపక గుంటలో పడవేయటానికి మిగిలిన సహోదరులను ఒప్పిస్తాడు. యోసేపు వారి దగ్గరకు వచ్చినప్పుడు వారు అతని అంగీని తీసివేసి అతనిని పట్టుకొని నీళ్ళు లేని ఒక గుంటలో పడేస్తారు. వారు భోజనము చేస్తు అటుగా వెళ్తున్న ఇష్మాయేలీయులను చూచెను. అప్పుడు యూదా తన సహోదరులతో వాడిని గుంటలో పడవేయడం వలన మనకేమి లాభము? వ్యాపారస్తులైన ఆ ఇష్మాయేలీయులు ఇటే వస్తున్నారు వారికి యోసేపును అమ్మివేద్దాము అని చెప్పి గుంటలో నుండి అతన్ని తీసి 20 తులముల వెండికి అమ్మివేసిరి. యోసేపు అంగీని ఒక మేక పిల్ల రక్తములో ముంచి తమ తండ్రి దగ్గరకు తీసుకొని వెళ్ళి ఇది మాత్రమే దొరికింది, ఇది యోసేపుదేమో చూడు అన్నప్పుడు యాకోబు అది చూచి, గుర్తుపట్టి ఇది యోసేపుదే, ఖచ్చితంగా యోసేపుని ఏదో మృగము చంపేసి వుంటుంది అని ఏడ్చి చాలా రోజులు బాధపడతాడు. యోసేపును కొనుక్కున్న ఆ ఇష్మాయేలీయులు ఐగుప్తునకు వెళ్ళి అక్కడ రాజు సేనాధిపతి అయిన పోతీఫరునకు అమ్మివేసారు.

యోసేపు ఐగుప్తీయుడైన పోతీఫరు ఇంట్లో పరిచారకునిగా ఉంటాడు. యెహోవా యోసేపునకు తోడైయుండెను గనుక అతను చేయునదంతయు దేవుడు సఫలపరచెను. ఇది గమనించిన పోతీఫరు యోసేపును అతని ఇంటిపై విచారణ కర్తగా నియమిస్తాడు. యోసేపునిబట్టి యెహోవా ఆశీర్వాదము ఆ ఇంటిలో, పొలములో, అతనికి కలిగిన సమస్తముపై ఉండెను. అయితే పోతీఫరు భార్య యోసేపుపై కన్నేసి అతనిని బలవంతపెట్టినందున యోసేపు అక్కడ నుండి పారిపోతాడు. పోతీఫరు వచ్చినప్పుడు అతని భార్య యోసేపు తనను బలవంతపెట్టెనని అతనిపై నిందవేసి అతడు పారిపోతూ వదిలి వెళ్ళిన అతని అంగీని తన అబద్ధమునకు ఋజువుగా చూపెను. అప్పుడు పోతీఫరు కోపముతో మండిపడి యోసేపును రాజఖైదీలు ఉండే చెరసాలలో వేయిస్తాడు. అయితే అక్కడ కూడ యెహోవా యోసేపునకు తోడైయుండెను గనుక ఆ చెరసాల అధిపతి ఆ చెరసాలలో ఉన్న ఖైదీలను యోసేపు చేతికి అప్పగిస్తాడు. కొంత కాలానికి ఐగుప్తు రాజు యొక్క పానదాయకుల అధిపతి, భక్షకారుల అధిపతి రాజు కోపానికి గురై యోసేపు బంధింపబడిన చెరసాలనకు వేయబడతారు. కొన్ని రోజుల తరువాత వారిద్దరు దిగులుగా ఉండుట యోసేపు చూచి కారణము అడగగా వారిద్దరు కలలు కనెనని, వాటి భావము తెలిపేవారు లేక దిగులుగా వున్నామని చెప్పగా యోసేపు కల భావము తెలియపరచుట దేవుని అధీనమే, కాబట్టి మీ కలలు నాకు చెప్పండి అంటాడు. అప్పుడు పానదాయకుల అధిపతి తన కలను చెప్తాడు. కలలో ఒక ద్రాక్షవల్లి కనబడెను దానికి మూడు తీగెలుండెను. అది చిగురించినట్టు ఉండెను. దాని పువ్వులు వికసించి, గెలలు పండి ద్రాక్షఫలములాయెను. ఫరో గిన్నె నా చేతిలో ఉండెను, ఆ గిన్నెలో ద్రాక్షఫలములను పిండి గిన్నెను ఫరో చేతికి అందించుచుంటిని అనెను అప్పుడు యోసేపు ఆ కల భావమేమనగా, ఆ మూడు తీగలు మూడు దినములు. ఇంక మూడు దినములలోగ ఫరో నీ తలను పైకెత్తి నీ ఉద్యోగము నీకు మరల ఇప్పించును కాబట్టి నీకు క్షేమము కలిగినపుడు నన్ను జ్ఞాపకము చేసుకొనమని చెప్పెను. తరువాత భక్ష్యకారుల అధిపతి తన కలను ఈలాగు చెప్పెను. కలలో నా తల మీద పిండివంటలు గల మూడు గంపలు ఉండెను. పక్షులు ఆ గంపలో పిండివంటలు తినుచుండెను అనెను. అప్పుడు యోసేపు ఆ కల భావమిదే ఆ మూడు గంపలు మూడు దినములు, ఇంకా మూడు దినములలోగ ఫరో నీ తలను పైకెత్తి మ్రానుపై వ్రేలాడదీయించును అనెను.

పిల్లలూ! యోసేపు కథ వచ్చే నెలలో ఇంకా తెలుసుకుందాం. ఆదికాండము 41వ అధ్యాయము నుండి 50వ అధ్యాయము వరకు మీరు చదవండి.

సాక్ష్యము

# క్రీస్తుదాసు

రైల్వే కోడూరు వాస్తవ్యులు గంగమ్మ, గంగయ్య నా తల్లిదండ్రులు వ్యవసాయకూలిగా పనిచేసేవారు. మేము ముగ్గురం. నాకు అన్న చెల్లి ఉన్నారు – మా తల్లిదండ్రులు ఈశ్వరుని పూజించేవారు.

నా పేరు క్రిష్ణయ్య, చిన్నతనంలో మా ఊరి ఎలిమెంటరీ స్కూలులో మాత్రమే చదువుకొన్నాను. మా తల్లిదండ్రుల మధ్యలో వివాదము ఏర్పడి మా అమ్మ వాళ్ళ ఊరికి వెళ్ళి పోయింది. మేము మా తండ్రి దగ్గరే ఉన్నాము. 10సం॥ వయస్సులో ఓ టీ కొట్లో పనిచెయ్యటానికి కుదిరాను. నా అంత వయస్సున్న పిల్లలతో నాలాంటి వారితో తిరుగుతు ఇంటికి వచ్చేవాడిని కాను. తిరుపతి స్టేషన్‌లో పండుకొనే వాడిని. చిన్న వయస్సులోనే సిగిరేట్లు తాగటం, బూతులు మాట్లాడటం నేర్చుకున్నాను.

15 సంవత్సరము వయస్సులో త్రాగుడు, గుట్కా అలవాటు చేసుకొన్నాను. టీ కొట్లో పనిమాని రిక్షా వేసే వాడిని మొదట్లో డబ్బులు బాగా ఉంటే బ్రాంది తాగేవాడిని లేనప్పుడు చిన్నచిన్న దొంగతానాలు చేసేవాడిని. 20 సంవత్సరాల వయస్సులో పేకాట పిచ్చి బాగా పట్టింది. పెద్ద దొంగతనాలు ప్రారంభించాను. నా చుట్టుప్రక్కల ఉండే వారికి నేనేమయింది తెలియనిచ్చేవాడిని కాదు. ఓరోజు దొంగతనం చేసి పోలీసులకు చిక్కాను – అప్పటినుండి పోలీసు వారి జాబితాలో చేరాను. అప్పుడప్పుడు జైలులో ఉండేవాడిని.

నా రిక్షా ఎక్కిన మనుషులను చూసి అటువంటి మర్యాదయిన జీవితం దేవుడు నాకెందుకు ఇవ్వలేదు. అందరిలాగ నేను కూడ తల్లిదండ్రుల ప్రేమలో పెరుగలేక పోయినందున వ్యధ చెందాను. దేవుడు ఒక్కడే అంటారు. కాని ఈ తిరుపతి దేవుడు కాక అన్ని ఊర్లలో ఊరికి ఒక్క దేవుడు ఉన్నప్పుడు ఆ దేవుళ్ళుకూడ మనుషుల్లాగనే తన్నుకొన్నారు కొట్టుకొన్నారు. ఒక్కొక్కరు ఇద్దరు ముగ్గురు భార్యలను చేసుకొన్నారు. ఇంక వారి గొప్ప ఏమిటి? అని నిరాశపడి పోయేవాడిని.

నేనున్న స్థితిలో నుండి ఎప్పుడు పైకి రాలేనా? అనుకొనే వాడిని – దొంగతనము చేసిన డబ్బు ఖర్చు చేసేటప్పుడు అమితమైన వేదన కలిగేది. ఆ డబ్బులు పోగొట్టుకొనిన వారు ఎంత బాధ పడుతున్నారో అనుకొనే వాడిని ఇక దొంగతనాలు చెయ్యకూడదు అనుకొనేవాడిని. అయితే ఈ పిచ్చిజనం రోజు బస్సుల్లో రైళ్ళలో ఈ ఊరు వస్తుంటారు? ఈ ఊర్లోనే పుట్టిపెరిగిన నాకు లేని పుణ్యం వీరికెలా వస్తుంది? అనుకొనేవాడిని.

నాకు అన్న ఉన్నాడు వాడికి కాపురం ఉంది. చెల్లెలు ఉన్నది. సుఖంగా ఉన్నది. ఓ రోజు మా అన్న నాగులయ్య నన్ను వెతుక్కోంటూ వచ్చాడు. కాసిని డబ్బులు తెచ్చాడు రైల్వే కోడూరు నాతో రా నీకు పెండ్లి చేస్తాను అన్నాడు.

కాళహస్తికి 12 కిలోమీటర్ల దూరంలో బండారు పల్లె గ్రామంలో తాండంచెట్టి లక్ష్మయ్య ,లక్ష్మమ్మగారికి ఇద్దరు మొగ్గ పిల్లలు ఒక ఆడపిల్ల .క్రిష్ణవేణితో నాకు వివాహము చేసారు. కోడూరులోనే కాపురం – మా అన్నగారింటిలో ఉండేవాడిని, రౌడి విచ్చలవిడి జీవితం నేను రిక్షా వేస్తూనే అడపాదడపా దొంగతనాలు చేస్తూ ఉండే వాడిని నా సంగతి చాల గోప్యంగా ఉంచాను. కొంత కాలానికి నాకు పిల్లలు కలిగారు పెద్దవాడు శ్రీనివాసులు, అమ్మాయి వెంకటరత్నం, అబ్బాయి వెంకటరమణ

మా వదినకి నాభార్యకు తగాదాలు ప్రారంభ మయినాయి – మేము విడిపోయాము. అన్న ఒక్కడికె స్థిర సంపాదన నాకు ఓ ప్లాటు స్థలం ఇప్పించాడు. చిన్న గుడిసె కట్టాను.

మా అన్నతో విడిపోయిన తర్వాత నేను ఇంటికి సరిగా వచ్చేవాడిని కాను దగ్గరలో ఉన్న వెంకటేశ్వర స్వామిని గట్టిగా కొలవాలని అనుకొనేవాడిని నా దగ్గర డబ్బులు లేవు కాబట్టి ఇంటికి సరిగా వెళ్ళకుండా ఎప్పుడు దేవుని

గురించిన ఆలోచనలు చివరికి నా కుమార్తెను భుజాలమీద కూర్చుండబెట్టుకొని నడచుకొంటూ కొండ ఎక్కి తిరుమల వెళ్ళాను. తరువాత ఇంతకు ముందున్న నా జీవితాన్ని మార్చుకొని ఇంట్లోనే ఎక్కువ సేపు ఉండి ఉదయాన్నే పూజచేసేవాడిని తరువాత ఈశ్వరునికి పూజచెయ్యాలని పూజా గ్రంధాలు కొని పూజాలు చేసాను.

ఓ రోజు నా రిక్షలో ఒకామె ఎక్కింది. ఆమె దేవుని విషయాలు నాతో మాట్లాడటం మొదలుపెట్టింది. యేసు ప్రభువుని గురించి చెప్పింది. నేను రిక్షా తోక్కుతునే విన్నాను. ఆమె ఇంటికి తీసికొనిపోయి బైబిలు ఒకటి ఇచ్చి చదవమన్నది. చదవటం మొదలు పెట్టాను.

ఇంతలో నా భార్య విషయం నేను వినరాని మాటలు విన్నాను. మొదట్లో నేను నమ్మలేదు కాని కొన్ని విషయాలు తెలుసుకొన్నాను. ఓర్చు కోలేకపోయాను. నాలో అలజడి లేచింది. ఇంతకు ముందు ఉండిన దానికంటే ఎక్కువ బాధ.

నాకు బైబిలు ఇచ్చిన ఆమె కొరకు వెదికాను – బైబిలు చదివిన దాని కంటే ఆమెతో యేసును గురించి వినాలని ఆశించాను. చర్చిలోనికి రానిస్తారో రానివ్వరో తెలియదు. మళ్ళీ బైబిలు చదవటం మొదలు పెట్టాను యెహోవా ఎవరు? యేసుక్రీస్తు ఎవరు? అర్థం కాలేదు.

ఇంట్లోని సంగతి నా గుండె కాల్చివేస్తుంది. ఆమె సంగతి నిర్ధారణగా తెలిసికొని ఆమెను కొట్టాను. వాళ్ళ అమ్మ (మా అత్త) వచ్చి నాభార్యను పిల్లలను తీసికొని పోయింది. ఇల్లు శిధిలమయిపోయింది. పిల్లల మీద దిగులయింది. అన్నం నీళ్ళు లేవు, మా అన్న దగ్గరకు వచ్చాను. మా అన్నని కాళహస్తి పంపించి నా భార్యను ఎలాగయిన తీసికొని రమ్మన్నాను.

నా భార్య వచ్చింది నేను ఎంతో కృంగి ఉంటే నా భార్య సోకులు చేసుకొంటు నన్ను లెక్కచెయ్యనట్లుగా ఉండేది. కనీసం నా మీద జాలి అయినా చూపించలేదు. మా ఇంటి చుట్టుప్రక్కల అందరు నను హేళన చేస్తున్నట్లుగా అనిపించేది. మా అత్త కూడ నా భార్య తరపునే మాట్లాడేది. నేను చనిపోవాలనుకొన్నాను. ఓ స్నేహితుడు నన్ను మంత్రగాడి వద్దకు తీసుకొనిపోయాడు.

మంత్రగాడు నాకు నాగదోషం తగిలిందన్నాడు ఏవేవో సరుకులు తెప్పించి డబ్బులు ఖర్చుపెట్టి పూజలు చేయించారు రాళ్ళ చుట్టు ప్రదర్శనలు చేసి చేసి కాళ్ళు అరిగిపోయాయి. కాళ్ళ నొప్పులు – విపరీతమైన నొప్పులు నాకు చనిపోవాలనే కోరిక ఎక్కువైంది. నా భార్యను చంపేయాలనుకొన్నాను నన్ను జైలులో పెడతారు. బ్రతికి ఉంటే పిల్లల గోడు చూడలేను. కనుక నేను కూడ చనిపోతే పిల్లలని దేవుడే చాకుతాడు అనుకొన్నాను.

ఓ పెద్ద కత్తి కొన్నాను. రాత్రి ఆమె నిద్రపోతుంది. ఆమెకు దిగులు చింత లేదు, ఆమె వలన నాకు నిద్రలేదు. పెద్దరాయి తీసుకొని ఎత్తి ఆమె కణిత మీద బలముగా వేసాను కత్తితో పొడిచాను – నేను ఆరు సార్లు కత్తితో నా కడుపులో పొడుచుకొన్నాను. నేత్తురు చిమ్మింది. నేను పడిపోయాను.

మధ్యాహ్నం రెండు గంటలకు గిరిపురం హాస్పటల్‌లో నాకు మెలుకువ వచ్చింది. నా కడుపుకు కుట్లు వేశారు. నా భార్య బ్రతికివుంది. ఆమెకు సెలైన్ కట్టారు. హాస్పటల్‌కు చాలా మంది వస్తున్నారు. అందరు ఆమెను చూస్తున్నారు కాని నా వైపుకు ఎవరు రాలేదు. నాకు పిచ్చి పట్టిందని అందరు చెప్పుకుంటున్నారు. నేను ఏలాగు బ్రతకను కనుక నాకు ట్రీట్‌మెంటు ఇవ్వటం లేదు. నా బెడ్ ప్రక్కన కిటికిలో గుండా కొండమీద వెంకటేశ్వర స్వామి కనిపిస్తున్నాడు. రెండు చేతులు పైకెత్తి – దేవుడా నన్ను కాపాడు అని మ్రొక్కుకున్నాను. డాక్టరు వచ్చి అందరిని చూచి మందులు రాసి నా వైపు చూడనైన చూడకుండా వెళ్ళిపోయాడు. మరలా సాయంకాలం డాక్టరు వచ్చి అలానే వెళ్ళిపోయాడు అందరికి రొట్టెపాలు ఇచ్చారు. నాకు ఇవ్వలేదు.

నేలమీద ప్రాకుతు వెళ్ళి రొట్టె అడిగాను. చీటి తెమ్మన్నారు. అక్కడే కూర్చుని ఏడ్చేను. అసలు ఏమి జరిగింది? నేను ఎలా బ్రతికాను. అంత దెబ్బ తగిలిన నా భార్య ఎలా బ్రతికింది? నాకేమి అర్థంకావటం లేదు. నేను చనిపోతాను అప్పుడు బయటపడేయండి అని డాక్టరు చెప్పాడంట.

రాత్రి ఎవరు లేనప్పుడు ఒంటినిండ గుడ్డకప్పుకొని కిటికిలో గుండా దూరి నేలమీద దేకుకుంటు కపిలతీర్థం వరకు వచ్చి రైలు స్టేషన్‌కి వెళ్ళాను. ఓ రైలు ఎక్కాను నెల్లూరులో రైలు దిగాను నేలమీద కూర్చుని దేకుతూ బయటకు వచ్చి పులి ఇస్తల్లు తిని పడిపోయాను. చొక్కాలేదు ఓ గుడ్డ కప్పుకొన్నాను ఇన్ని జరిగినా దేవుడు ఉన్నాడు. దేవుడు నాకు కావాలి అనే భావన నాలో బలముగా ఉన్నది.

అలా 15రోజులు రోడ్ల మీద దేకుతూ – అడుక్కుంటూ తిరిగాను కడుపు మీద ఆరు కత్తి గాట్లు ఉబ్బి చీము పట్టి బిర్రుగా అయినది. ఒకబ్లేడు కొని కడుపు కుట్లుకోసాను చీము నెత్తురు జలాజలా ప్రవహించింది. అయిన దేవుడిమీద ధ్యాస తగ్గలేదు, దేవున్ని పట్టుకోవాలి.

ఓ ఉదయం రెండు బన్నురొట్టెలు కొన్నాను రైల్వేస్టేషన్‌లో ఓ మూలకి వెళ్ళి బన్ను చించాను. అందులో నుండి రక్తము వచ్చింది. తినే ఆహారంలో రక్తము ఉంది, ఇదేదో చేతబడి తాలూకు, చచ్చిపోవాలను కొన్నాను కాబట్టి ఆ బన్ను తిన్నాను నా మనసు కుదుటపడింది.

ఒక నెల గడచింది, కడుపుమీద గాయం మానుతుంది. రైల్వేకోడూరు వచ్చాను టౌనులో ఉండి మా అన్నకి కబురుచేసాను నన్ను బ్రతికించటానికి రమ్మనలేదు. మా అన్న వచ్చాడు, అక్కడే చావకపోయావా? అన్నాడు. ఏరా! ఇంత జరిగినా మానవులలో కనికరం పుట్టదా? అనుకొన్నాను. శిక్ష పడింది కదా! ఏ దేవుడు కనికరం చూపలేదు – ఆటోలో ఇంటికి తీసుకొని వెళ్ళాడు అక్కడ ఎవరు మాట్లాడలేదు. అత్తగారింటికి పోతానన్నాను మా అన్న ఒప్పుకోలేదు.

అయిదురూపాయలు చార్జితో రేణిగుంట వచ్చి ఏడ్చిఏడ్చి ఉదయం 10 గంటలకు నిద్రపోయాను స్టేషన్‌లో ఆర్.పి.యఫ్ జవాను కర్రతో కొట్టాడు. నేను లేచి దూరంలో ముగ్గురు కుష్టరోగులు కనిపిస్తే వారి దగ్గరకు వెళ్ళి కూర్చున్నాను. వాళ్ళు ప్రార్ధన చేసికొంటున్నారు. ఎందుకు ఏడుస్తున్నావని నన్ను అడిగారు వారికి నా సంగతంతా చెప్పి బ్రహ్మంగారి మఠం వద్దకు వెళ్ళి చావాలను కుంటున్నానని చెప్పాను.

నీ భార్యబిడ్డలు కావాలా? అన్నారు. నా కెంతో ఆదరణ కలిగింది. నీవు భయపడవద్దు, నీ భార్యపిల్లలు అందరు వస్తారు. నువ్వు నేరుగా చర్చికి వెళ్ళు అని అన్నారు. చర్చి అంటే ఏమిటి? అన్నాను. వాళ్ళు చర్చి అంటే యేసుప్రభువు ఉండే స్థలం అక్కడికి పోయి ఏడువు అన్నారు. నాకు ఆనందం కలిగింది. క్రొత్త శక్తి వచ్చింది.

అక్కడ తెల్లని వస్త్రాలు ధరించిన ఒకామె కనిపించింది. ఆమె కాళ్ళు పట్టుకొన్నాను ఆమె వెంట నడుస్తుంటే బొట్లుబొట్లు రక్తం కనబడుతుంది. జ్యోతినగర్ రేణిగుంట చేరాను. ఆమె ఉన్న ఇంటికి చేరి నా కథ అంతా చెప్పాను. వారు నన్ను ఆదరించారు ఆహారం పెట్టారు నాలుగు నెలలు అక్కడే ఉన్నాను. పొలం ఉన్నది, మంచి ఇల్లు, బోజనము, వస్త్రం కొదువలేకుండినది. పాతనిబంధన, క్రొత్తనిబంధన మొత్తం చదివేవాడిని.

దగ్గర్లో సమాధులు చూస్తు ఏడ్చేవాడిని యేసు ప్రభువు చనిపోయినవారిని కూడ లేపినవాడు నన్ను కుష్టరోగుల దగ్గరకు పంపించి వాక్యము చెప్పించి, ప్రార్ధన చేయించిన వాడు, ఈ ఇంటి వారికి నన్ను ఆదరించటానికి మనసు కలుగజేసినవాడు ఈయన అని నమ్మాను. చర్చికి పోవాలని ఆశకలిగేది ఇంటి వారిని చర్చికి పోతానని చెప్పితే పంపించ టానికి వాయిదాలు వేసేవారు. చర్చికి పంపించమని మనసులో ప్రార్ధన చేసుకొనేవాడిని, పెద్దగా ప్రార్ధన చెయ్యటం ఏమిటో నాకు తెలియదు, మనసులో అనుకొనే వాడిని.

ఒక రోజు నన్ను ఆదరించిన ఇంటివారి బంధువు ఒకామె వచ్చింది. ఆమె పేరు కూసమ్మ. ఆమె యేసు ప్రభువును నమ్ముకొని యున్నది. ఆమె నన్ను ప్రార్ధనకు తీసుకొని వెళ్ళింది. అక్కడ నాకు ఎనలేని ఆదరణ ఆనందం కలిగింది. సంఘస్థులందరు నన్ను ఆదరించారు. ఇంటిలో కాని, బంధువుల దగ్గర కాని, తల్లిదండ్రుల వద్ద కాని దొరకని ఆత్మీయత పొందాను. పాష్టరుగారు ఆదరించారు, నా కోసం ప్రార్ధన చేసారు ప్రభువులో ఎదుగుతువున్నాను.

నా భార్యను తీసుకొని వచ్చి కోడూరులో కాపురం పెట్టాను. చిన్న నెట్టుడు బండిమీద పండ్ల వ్యాపారం

ప్రారంభించాను. రెండుసంవత్సరములలో పండ్ల షాపు ప్రారంభించాను. అయిదారు సంవత్సరాలలో హోల్‌సెల్ వ్యాపారం చేసి 2లక్షల రూపాయలు సంపాదించాను. ధనసంపాదన పెరిగేకొలది దేవునికి దూరమవటం ప్రారంభమయింది. ధనంతో పాటుగా చీటిలు వెయ్యటం, పాడటం తర్వాత నేను పేకాటకు వెళ్ళకపోయినా పేకాట ఆడించేవాడిని ఈ విధంగా ఒక్కో అడుగు ప్రతిరోజు దేవునికి దూరమయ్యాను.

అయినను ఓ చర్చికి ప్రార్థనకు వెళ్తూ ఉండేవాడిని, బాగా కానుక ఇచ్చే వాడిని బాప్తీస్మము తీసుకొన్నాను. నా భార్య కూడ నాతో ప్రార్థనకు వచ్చేది. కాని పూర్తిగా ధన సంపాదనలో పడిపోయి అశాంతికి గురి అయి వ్యాపారంలో నష్టాలు వచ్చి డబ్బంతా తరిగిపోయింది. ఇల్లు వాకిలి పోయాయి.అక్కడ నుండి గూడూరులో కాపురం పెట్టాను. ఫైనాన్సులో ఆటో తీసికొని జీవించసాగాను. అక్కడ కూడ స్థిమితం పొందలేదు. ఒకప్పుడు మనుష్యుల చేత తృణీకరింపబడినవాడిని, ఆత్మహత్యకు ప్రయత్నించినవాడిని, అడుక్కోనే స్థితిలో దేవుడు నన్ను వదలకుండా మరలా గొప్ప స్థితికి తీసుకొని వస్తే నామకార్ధ క్రైస్తవునిగా మారి శాంతిని పోగొట్టుకొన్నాను.

గూడూరు నుండి వెళ్ళిపోవాలనుకొన్నాను ప్రభువు పాదాల వద్దకు చేరాను. ప్రార్థించాను ఉపవాస ప్రార్థన చేసాను. నా దగ్గర డబ్బులు లేవు 200రూపాయలు మాత్రమే మిగిలాయి. ప్రభువు నన్ను ప్రేమించాడు. ఆదరించాడు, సూళ్ళూరుపేట వెళ్ళమన్నట్లుగా ప్రేరేపణ కలుగుతున్నది. నేను ఇక ఏ వ్యాపారము చెయ్యనని నా ఆటోలో ప్రయాణం చేసేవారికి యేసయ్య ప్రేమను గురించిన నా సాక్షము చెపుతానని నిశ్చయించుకొన్నాను. చేతిలోని 200 వందలరూపాయలతో సూళ్ళూరుపేటకి నా భార్యతో కలసి వచ్చాను. నా భార్య మా ఊరికి పోదామని చెప్పుతున్నది. నాకు సూళ్ళూరుపేటలోనే నివసించాలని ప్రేరణ. చీకటి పడుతుంది. అలా తిరుగుతూ ఓ చిన్న ఇంటివద్దకు వచ్చి- అద్దెకు ఇల్లు అడిగాను వాళ్ళు అద్దె లేకుండానే ఓ చిన్న ఇల్లు ఇచ్చారు. ఇది దేవుని చిత్తమని గ్రహించి చేరాను.

ప్రతి రోజు ఆటో నడుపుతూ - దేవుని విషయాలు మాట్లాడేవాడిని - ఓరోజు ''మన్నార్ పోనూర్'' గ్రామమునకు "ఆనందం దేవకుమార్" గారు ఎక్కారు. ఆయన నా సాక్షము విన్నాడు-మరలా ఆయన తటస్థపడలేదు.

ఓ రోజు "శ్రీహరికోట" లో ప్రయాణికులను తీసుకొని వెళ్ళి తిరుగు ప్రయాణంలో ముగ్గురు దేవుని సేవకులు ఎక్కారు. వారు "మన్నార్‌పోనూర్"కి ఆటో మాట్లాడు కొన్నారు. అక్కడ వారు దేవకుమార్ గారింటికే వచ్చారు. నా మనవి ప్రభువు విన్నాడు. మరలా "దేవకుమార్" గారిని చూసాను. ఆ రోజు ఆయన దగ్గర చాలసేపు మాట్లాడాను తర్వాత చాల సార్లు ఆయనతో మాట్లాడి ప్రభువుతో స్థిరపడ్డాను.

## -: పాఠకులకు గమనిక :-

**ఫేస్‌బుక్, ఆన్‌లైన్ తెలుగుబైబిల్ వెబ్‌సైట్, బైబిల్ క్విజ్ ద్వారా ఒక సంవత్సరం పాటు ఉచితంగా పత్రిక పొందుతున్న పాఠకులకు సంవత్సరం ముగిసిన వెంటనే వారికి పత్రిక నిలిపివేయడం జరుగుతుంది. కాబట్టి ముందుగానే సంవత్సర చందా రూ.200/- కట్టి రెన్యువల్ చేసుకోవడం ద్వారా 2 సంవత్సరాలు పత్రిక పంపబడుతుంది. పాఠకులు సహృదయంతో అర్థం చేసుకొని వెంటనే సంవత్సర చందా పంపగలరు -ఎడిటర్**

# లోకంతీరు

(పుట్టుక చావు మధ్య సంబరం)

## పుట్టుక

**"ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్తప్రకారమైన దయా సంకల్పము చొప్పన యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై మనలను ముంగా తన కోసము నిర్ణయించుకొని మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండ వలెనని జగత్తు పునాది వేయబడక మునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను" (ఎఫెసీ.1:4-6)**

ఈ భూమీ్మద మనలను పుట్టించిన దేవుడు మనం రోగాలతో చనిపోవాలని కోరుకోడు. ఈ లోకంలో మనం దేవుని ఇష్టప్రకారం జీవిస్తే ఏ రోగమూ మన దరి చేరదు. ***"మీ దేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని ఆయన దృష్టికి న్యాయమైనది చేసి, ఆయన ఆజ్ఞలకు విధేయులై ఆయన కట్టడలన్నిటిని అనుసరించి నడచిన యెడల, నేను ఐగుప్తీయులకు కలుగ జేసిన రోగములలో ఏదియు మీకు రానియ్యను"*** (నిర్గమ. 15:26).

చాలామంది డబ్బు దాచిపెట్టుకోవడానికి కారణం 'భవిష్యత్‌లో ఏమైనా రోగాలు వస్తే నయం చేసుకోవడానికి' అని చెబుతారు. ***"నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే"*** (నిర్గమ. 15:26) అని చెప్పినా జబ్బులు నయం చేసుకోవడానికి డబ్బు మీద ఆధారపడతారు. కాబట్టి ఇంక దేవునితో పని వుండదు. ఎంత డబ్బు ఖర్చు చేసినా జబ్బు నయం కాకపోతే అప్పుడు దేవుని దగ్గరకు వస్తారు. శరీరాన్ని ఇచ్చింది దేవుడే కాబట్టి శరీరానికి కావలసిన ఆరోగ్యాన్ని కూడా ఆయనే దయచేస్తాడు. కానీ మనిషి వివిధ తంత్రములు కల్పించుకొని, దేవునికి దూరమై, దేవునికి వ్యతిరేకమైన కార్యములతో దేవునికి కోపం పుట్టించి రోగాల పాలవుతున్నాడు. ఎన్నో అంతుచిక్కని వ్యాధులు ఈ లోకంలోకి ప్రవేశించాయి. డాక్టర్లు కూడా అది ఏం వ్యాధో అర్థం కాక ఆ రోగానికి ఏదో ఒక పేరు పెట్టి చేతులెత్తేస్తున్నారు. వైద్యశాస్త్రానికి మించిన రోగాలు నేడు విస్తరిస్తున్నాయంటే మనిషి దేవునికి ఎంత అవిధేయుడయ్యాడో అర్థం చేసుకోవచ్చు. రోగాలు వస్తే డబ్బుతో నయం చేసుకోవచ్చు అన్న భ్రమలో మనిషి డబ్బు సంపాదిస్తున్నాడు. తీరా చూస్తే నయం కాని రోగాలతో డబ్బు ఎందుకూ పనికి రాకుండా పోతుంది. తన ఆస్తి అంతా రాసిచ్చినా డాక్టర్లు నయం చేయలేని జబ్బులు ఎన్నో ఉన్నాయి. మందులతో జబ్బుకి కొంచెం ఉపశమనం కలుగుతుందే తప్ప పూర్తిగా నయం కాదు. రోగం రాకుండా చేయగలిగేది, వచ్చిన రోగాన్ని స్వస్థపరచగలిగేది దేవుడొక్కడే.

> **పుట్టుక**
>
> **దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను (ఆది.2:7)**

***"ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము"*** (1తిమోతి 6:10). ఏదెను తోటలో ఆదాము హవ్వలు దేవుని ఆజ్ఞని ధిక్కరించి మరణాన్ని ఎలా కొని తెచ్చుకున్నారో, ఈనాడు ప్రతి ఒక్కరూ డబ్బు జోలికి వెళ్ళి జబ్బులు కొని తెచ్చుకుంటున్నారు. ప్రతి ఒక్కరూ వాదించేది ఏంటంటే, డబ్బు లేకుండా ఎలా బ్రతకాలి? అని. మనిషి బ్రతకటానికి డబ్బే అవసరమైతే "మీరు దేవునికిని సిరికిని దాసులుగా ఉండ నేరరు" అని డబ్బుకు వ్యతిరేకంగా దేవుడు ఎందుకు మాట్లాడతాడు. అసలు మనిషికి డబ్బెందుకు? తన అవసరాలు తీర్చుకోవడానికే కదా! మరి ఆ అవసరాలేవో

దేవుని ద్వారా తీర్చుకోవచ్చు కదా! తన అవసరాలు తీర్చుకోడానికి డబ్బు మీద కాకుండా దేవుని మీదనే ఆధారపడోచ్చు కదా! మనిషి దేవుని మీద ఆధారపడితే, దేవుడు మనిషిని ఎందుకు తన కోసం సృజించుకున్నాడో ఆ ఉద్దేశం నెరవేరుతుందని సాతానుకు తెలిసి, మనిషిని దేవునికి దూరం చెయ్యాలన్న కుట్రతో మనిషిని డబ్బు వైపుకు మరులుకొల్పింది. మనిషి జీవించటానికి అవసరంలేని విలాసవంతమైన జీవితాన్ని మనిషికి ఎరగా వేసి, అవి సంపాదించుకోవడానికి అక్రమ మార్గాలవైపు మనిషిని పురికొల్పింది. ఒక్కసారి విలాసవంతమైన జీవితానికి అలవాటు పడిన మనిషి దానికి బానిసైపోతాడు.

***"ధనాపేక్షలేనివారై మీకు కలిగిన వాటితో తృప్తి పొంది యుండుడి"*** (హెబ్రీ. 13:5). కలిగిన వాటితో అంటే దేవుడు మనకు ఇచ్చిన వాటితో తృప్తి పొంది ఉండటం. దేవుడు మనకు ఇచ్చినవి తెలివితేటలు, ఆరోగ్యము. వాటితోనే తృప్తి కలిగి ఉండాలి. దేవుడు మనకిచ్చిన తెలివితేటలతో ఆయనను గుర్తించి, ఆయన మనకు ఇచ్చిన ఆరోగ్యంతో ఆయన పని చేయాలి. అంతే తప్ప డబ్బు సంపాదించు కోవడానికి తెలివితేటలు, విలాసవంతమైన జీవితం గడపటానికి ఆరోగ్యం ఇవ్వలేదు. ఒకవేళ దేవుడు మనల్ని గ్రహణంమొట్టి వాళ్ళలాగానో, మతిస్థిమితం లేనివాళ్ళుగానో పుట్టించి వుంటే అప్పుడు దేవుడిని గుర్తించలేము. ఒకవేళ అనారోగ్యంతో పుట్టించి వుంటే, దేవుని కోసం ఏమి చెయ్య లేము కదా! కాబట్టి దేవుడు మనల్ని పుట్టించింది ఆయన కోసమే తప్ప లోకం కోసం కాదు.

మన శరీరము మీద దేవునికి పూర్తి హక్కు ఉంది. అయినప్పటికీ దేవుడు మనల్ని ప్రేమించటం వలన మనకి పూర్తి స్వేచ్ఛని ఇచ్చాడు. మనం స్వచ్ఛందంగా ఆయన దగ్గరకి రావాలని కోరుకుంటున్నాడు. అయితే మనిషి సాతాను పన్నిన వలలో మనిషి చిక్కుకుని సాతానుకు బంధీగా బ్రతుకుతున్నాడు. మనుష్యుల బలహీనతలను గ్రహించిన దేవుడు తన బిడ్డలైన ఎంతో మంది ద్వారా విడిపించడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాడు. అయితే మనుష్యులు తమ హృదయ కాఠిన్యముచేత, ఈ లోక ఆశలైన శరీరాశ, నేత్రాశ, జీవపుడంబము అను వాటికి బంధీగా చిక్కుబడిపోయాడు.

మనిషిని పుట్టించిన దేవుడు వారి మీద ఎన్నో ఆశలు పెట్టుకుంటే మనుష్యులు దేవుని మీద తిరుగబడ్డారు. అందుకే దేవుడు తన బాధనంతా ప్రకృతితో చెప్పుకుంటు న్నాడు. యెషయా 1:2లో ***"ఆకాశమా, ఆలకించుము; భూమీ, చెవియొగ్గుము. నేను పిల్లలను పెంచి గొప్ప వారినిగా చేసితిని వారు నా మీద తిరుగబడియున్నారు"*** అని తన బాధనంతా చెప్పుకుంటున్నాడు. ఎంత భయం కరము. ఒక్క క్షణంలో మానవ జాతినంతా మసి చెయ్యగల శక్తిగల దేవాది దేవుడు ఒక సామాన్యుడిలా ఎంతగా బాధ పడుతున్నాడో చూస్తే దేవుడు మనిషిని ఎంతగా ప్రేమిస్తు న్నాడో అర్థం అవుతుంది. మన పుట్టుక వలన మనము సంతోషంగా లేము, దేవుడిని సంతోషపెట్టటం లేదు. తల్లి గర్భంలో ప్రవేశపెట్టబడిన కొన్ని కోట్ల మందిని కాదని నిన్ను నన్ను ఎన్నుకుంటే చివరికి మనం దేవునికి మిగిల్చింది వేదన మాత్రమే. **(సశేషం)**

## 2017 చందా వివరాలు

**సంవత్సర చందా రూ. 200/- లు పోషక చందా చందా రూ. 1500/- లు**

**జీవిత చందా రూ. 5000/- లు**

**ప్రేరేపణ చందా రూ. 200 లు పైన ఎంతైనా పంపవచ్చును**


పేపరు, ప్రింటింగ్ చార్జీలు, పోస్టల్ సర్వీస్ చార్జీలు పెరిగినందు వలన పత్రిక చందాను కూడా పెంచడమైనది. పాఠకులు సహృదయముతో అర్థము చేసుకొని సహకరించవలసినదిగా ప్రభువు నామమున కోరుచున్నాము. **-ఎడిటర్**

## ఈ నెల ప్రశ్న - జూలై-2017

**పూర్వము హెబ్రోను పేరేమిటి?**

(యెహోషువ)

(రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేదీ లోపు మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో 9440217726 నంబరుకి **SMS** ద్వారా పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ.125/- లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**జూన్ నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**

1) శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా
2) కె.లక్ష్మీప్రియ, ఒంగోలు
3) శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్, అనంతపురం జిల్లా
4) శ్రీమతి వి.శారాభాయి, భీమవరం,
5) శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ, కృష్ణాజిల్లా
6) శ్రీమతి ప్రత్తి అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా
7) యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం, ప్రకాశంజిల్లా
8) శ్రీ టి. చిన్నా, గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా
9) శ్రీమతి వై.కె. సత్యసారధి, హైదరాబాద్
10) శ్రీమతి జయమ్మ లాబాను, గుంతకల్లు
11) షెఫేలా, దొనకొండ, ప్రకాశం జిల్లా
12) శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా
13) శ్రీ కె.యేషయ, ఆర్.జి.పురం,ప్రకాశంజిల్లా
14) శ్రీ పి.చిన్నారావు,విజయవాడ,కృష్ణాజిల్లా
15) సూజన్ ప్రిన్సి, జడ్చర్ల

లక్కిడిప్ ద్వారా **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అను పాటల పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా**

**బైబిల్ క్విజ్ - 30 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :**

1) **కె.సుభద్ర,** కస్తూరిభాపేట, విజయవాడ, కృష్ణా జిల్లా
2) **యం.విక్టోరియారాణి,** గోళ్ళవిడిపి, యర్రగొండపాలెం
3) **పి. అనిత,** ఇచ్ఛాపురం, శ్రీకాకుళంజిల్లా
4) **పి. చిన్నారావు,** విజయవాడ, కృష్ణా జిల్లా
5) **కె. ఉజ్జీవరాజు,** వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా
6) **కె. లక్ష్మీప్రియ,** ఒంగోలు, ప్రకాశం జిల్లా
7) **సూజన్** ప్రిన్సి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా
8) **ఆర్. ఇన్నయ్య,** గుంతకల్, అనంతపురం జిల్లా
9) **యం.నరేష్,** చీమలమర్రి, ప్రకాశం జిల్లా
10) **టి. సుమలత,** గంగన్నపల్లి, ప్రకాశం జిల్లా
11) **ఆర్. జయమ్మలాబాను,** గుంతకల్, అనంతపురంజిల్లా
12) **కె.లాజరస్,** కొయ్యలగూడెం, ప.గో.జిల్లా
13) **జె.లక్ష్మీనరసింహ,** కొత్తపల్లి, కర్నూల్ జిల్లా
14) **కె.సందీప్‌తేజ,** సూళ్ళూరుపేట,నెల్లూరు జిల్లా
15) **టి. చిన్నా,** గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా
16) **శ్రీమతి వి. శారాభాయి,** భీమవరం, ప.గో.జిల్లా
17) **శ్రీమతి ఎన్. సరోజిని,** నెల్లూరు
18) **శ్రీమతి ఎన్. ప్రేమలత,** కడప

లక్కిడిప్ ద్వారా **"నా కుటుంబము"** అను పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**యం.విక్టోరియారాణి,** గోళ్ళవిడిపి, యర్రగొండపాలెం

## బైబిల్ క్విజ్ - 30 జవాబులు

**1.** పవిత్రమైనవి (కీర్తనలు.12:6) **2.** నీ రక్షణ (13:5) **3.** బుద్ధిహీనులు (14:1) **4.** లంచము (15:5) **5.** సుఖములు (16:11) **6.** గర్వముగా (17:10) **7.** వికటముగా (18:26) **8.** యధార్ధమైనది (19:7) **9.** తన పరిశుద్ధాకాశములో నుండి (20:6) **10.** నాశనము (21:10) **11.** దీనులు (22:26) **12.** యెహోవా మందిరములో (23:4) **13.** సైన్యములకధిపతి యగు యెహోవాయే (24:10) **14.** ఇశ్రాయేలీయులను (25:22) **15.** లంచములతో (26:10) **16.** యెహోవా మందిరములో (27:4) **17.** ఆశ్రయము (28:8) **18.** అరణ్యమును (29:8) **19.** ఆయుష్కాలమంతయు (30:5) **20.** విశ్వాసులను (31:23)



# అక్షరయజ్ఞం



శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

## బైబిల్ క్విజ్ - 31

కీర్తనలు 32 నుండి 51 వరకు

1. ఎవరికి అనేక వేదనలు కలుగుచున్నవి? (కీర్తనలు 32)
2. యెహోవా ఎక్కడి నుండి కనిపెట్టుచున్నాడు? (33 అ)
3. ఎవరు మొఱ్ఱపెట్టగా యెహోవా ఆలకించును? (34 అ.)
4. విందు కాలమందు దూషణలాడువాడు ఎవడు? (35 అ.)
5. యెహోవా యొద్ద ఏమి కలదు?(36 అ.)
6. నీతిమంతులకు రక్షణ ఆధారము ఎవరు? (37 అ.)
7. దేనిని బట్టి తన ఎముకలలో స్వస్థత లేదని దావీదు చెప్పుచున్నాడు? (38 అ.)
8. నరులందరు ఎటువంటి వారు? (39 అ.)
9. ఎవరు ధన్యుడు? (40 అ.)
10. ఇశ్రాయేలు దేవుడైన యెహోవా ఎప్పటి నుండి ఎప్పటి వరకు స్తుతింపబడును గాక? (41 అ)
11. పగటి వేళ యెహోవా ఏమి కలుగ ఆజ్ఞాపించును? (42 అ.)
12. ఏవి తనకు త్రోవ చూపునని కీర్తనాకారుడు అనుచున్నాడు? (43 అ.)
13. హృదయరహస్యములను ఎరిగిన దేవుడు. రిఫెరన్సు? (44 అ.)
14. నీ సింహాసనము ---- నిలుచును? (45 అ.)
15. ఆయన ఎంత వరకు యుద్ధములు మాన్పును? (46 అ.)
16. దేవుడు ఎవరికి రాజై యున్నాడు? (47 అ.)
17. ఎంత వరకు ఆయన మనలను నడిపించును? (48 అ.)
18. ఘనత నొందియు బుద్ధిహీనులైన వారు దేనిని పోలియున్నారు? (49 అ.)
19. భక్తిహీనులకు అసహ్యమైనది ఏమిటి? (50 అ.)
20. దేవునికి ఇష్టమైన బలులు ఏమిటి? (51 అ.)

### -: గమనిక :-

మీ జవాబులను **SMS/Whatsapp** ద్వారా కూడా పంప వచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **"బైబిల్‌క్విజ్ - 31"** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫెరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఇద్దరికి**
**"నా చిత్తానుసారుడు"**
**అను పుస్తకము (వెల రూ. 110అ/-) లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

**సీరియల్ నంబరు**

మరియు మీ

**ఫోన్ (మొబైల్) నంబరు**

తప్పని సరిగా వ్రాయాలి. లేనిచో జవాబులు అంగీకరించబడవు.

## చందాదారుల వివరాలు

| | |
|---|---|
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. 1,200 |
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. 1,000 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. 1,000 |
| శ్రీమతి ఆర్. జయమ్మలాబాను, గుంతకల్ | రూ. 1,000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 500 |
| శ్రీమతి కె.లూథియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. 500 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం (ఆగష్టు) | రూ. 300 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం (అక్టోబర్) | రూ. 300 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కీపురం, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| కుమారి కె. లక్ష్మిప్రియ, ఒంగోలు | రూ. 200 |
| శ్రీ కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి | రూ. 200 |
| కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం | రూ. 200 |
| శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్ | రూ. 200 |
| శ్రీ కె. సందీప్‌తేజ, సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ వై. జోసఫ్, భీమవరం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి.నిర్మలశాంసన్, వెలిగండ్ల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి కె. ప్రేమారూత్, గుంటూరు | రూ. 200 |
| శ్రీ కె. జెకర్యా, నర్సీపట్నం, విశాఖపట్నంజిల్లా | రూ. 200 |
| కుమారి షెఫేలా, దొనకొండ, ప్రకాశం జిల్లా | రూ. 200 |
| శ్రీమతి యం. అరుణకుమారి, విశాఖపట్నం | రూ. 200 |
| శ్రీ కె. యెషయా, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి. సుమలత, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. 150 |

## పాఠకుల పేజీ

'పరిశుద్ధత' పత్రికలో **'పాఠకుల పేజీ'** అనే శీర్షిక ప్రారంభించు చున్నాము. ఈ పేజీ పూర్తిగా పాఠకులకు కేటాయించబడినది. ఈ పేజీలో మీ కుటుంబ సభ్యుల యొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు వేడుకలకు సంబం ధించి వారికి పత్రికా ముఖంగా శుభాకాంక్షలు తెలియజేయ వచ్చును. మీ కుటుంబంలోని యువతీ యువకుల వివాహ సంబంధ సమాచారం అలాగే సువార్త సభల సమాచారం, పదవీ విరమణ సమాచారం, జ్ఞాపకార్ధ కూడికల సమాచారం కూడా పంపవచ్చు. పత్రిక గురించి మీరు వ్రాసే ఉత్తరాలు కూడా ఈ శీర్షికలో ప్రచురించబడతాయి. అయితే ఈ అవకాశం ఉప యోగించదలుచుకునే వారు చందాదారులై ఉండాలి. పత్రికకు కట్టిన చందా మొత్తాన్నిబట్టి వారికి స్థలం కేటాయించబడుతుంది. సంవత్సర చందాదారులకి పేజీలో 1/4, రూ. 500 కట్టిన వారికి 1/2 పేజీ, రూ. 1000 కట్టిన వారికి ఫుల్ పేజీ కేటాయించబడును. రూ. 2000 కట్టిన వారికి టైటిల్ (కలర్) లోపలి పేజీలో 1/2 పేజి. రూ.5000 కట్టిన వారికి టైటిల్ లోపలి ఫుల్ పేజీ కేటాయించ బడును. అయితే ఈ అవకాశం సంవ త్సరంలో ఒక్కసారి మాత్రమే ఉచితంగా ఇవ్వబడుతుంది. ప్రతి నెలా 5వ తేదీ తర్వాత తేదీలలోని సంధర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే మీ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.

| | |
|---|---|
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జద్చర్ల | రూ. 150 |
| పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట | రూ. 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. 150 |
| పాస్టర్ టి. ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. 150 |
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. 150 |
| శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా | రూ. 150 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీ టి. సునీల్‌కుమార్, కోవెరపాలెం, నెల్లూరుజిల్లా | రూ. 150 |
| శ్రీమతి వై. కెజియాసత్యసారధి, హైదరాబాద్ | రూ. 150 |
| వి. మేరినిర్మల, మెట్రోపాలిటన్ మిషన్, విజయవాడ | రూ. 150 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. 100 |
| పాస్టర్ బి. జకర్యా, రావిపాడు, ప్రకాశం జిల్లా | రూ. 100 |

నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము